ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

ఉదయం

Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టు లేకుండా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

చందాలు మనీ ఆర్డరు పంపేటప్పుడు
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

శ్రీ వాణీ సాహిత్య
తెలుగు క్రాస్‌వర్డ్ పజిలు
నెం. 1 కి సమాధానము

అడ్డము: 1. శ్రీ వాణీ సాహిత్య [illegible] 7. [illegible] 9. [illegible] 11. [illegible] 15. [illegible] 16. [illegible] 18. [illegible] 21. [illegible] 23. [illegible] 24. [illegible]

నిలువు: 2. [illegible] 3. [illegible] 4. [illegible] 5. [illegible] 9. [illegible] 10. [illegible] 12. [illegible] 13. [illegible] 14. [illegible] 17. [illegible] 18. [illegible] 19. [illegible] 20. [illegible] 22. [illegible]

సంపుటి 8 :: సంచిక 158 | విజయవాడ, డిసెంబర్ 9, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కయిరో పలాయనం?

సానా నగరంపై రాయలిస్టు దళాలు కాల్పులు జరుపుతున్నట్టు వార్త

రాజధానిలో కర్ఫ్యూ విధించినట్టు టాస్ వార్తా సంస్థ వెల్లడి

కైరో, డిసెంబర్ 8—

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ రహమాన్ బరాన్ కయిరోకు "పలాయనం" చిత్తగించినటు రాయలిస్టు వర్గాల ప్రతినిధి ప్రకటించారు. తాత్కాలిక అధ్యక్షునిగా జనరల్ హస్సన్ అల్‌అమ్రి నియమితులయి ట్టు కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు.

వీరూట్‌లోని రాజకీయస్థు సాంఘిక వ్యవహారాల మంత్రి హాషెమ్ బెన్ హాషెమ్ ఈ విషయాలను వెల్లడించారు.

ఎమెన్ రాయలిస్టు దళాలకు చెందిన అడుగురిని విన్న సానాలో ఫైరింగ్ దళంవారు కాల్చివేశారు.

కాల్చివేయబడిన వారి శవాలను పౌరులు వీధులలో ఉద్యోగాంటు తిరుకెళ్ళి తిరిగి ఉరితీశారు.

తమకు ఒక విదేశం ఇంగారం, ధనం, ఆయుధాలను సప్లయి చేస్తున్నదని, కాల్చివేయబడిన రాయలిస్టులు కొందరివారణ సందర్భంలో అంగీకరించారని సానా రేడియో ప్రకటించింది.

అడుగుడు రాయలిస్టులను కాల్చివేయవలసిందనే ఉత్తర్వును తాత్కాలిక అధ్యక్షుడు జనరల్ హస్సన్ అల్‌అమ్రి ఆమోదించారనికూడా ఆ రేడియో వెల్లడించింది.

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కయిరోకు పలాయనం చిత్తగించినట్టు తెలుస్తున్నది తాత్కాలిక అధ్యక్షునిగా జనరల్ హస్సన్ నియమితులయ్యారు.

యెమెన్ రాజధానిపై కాల్పులు

యెమెన్ రాజధాని సానాపై రాయలిస్టు దళాలు కాల్పులు ప్రారంభించినట్టు రాయలిస్టు ప్రతినిధి వెల్లడించారు.

రాయలిస్టులు రిపబ్లిక్‌కు లొంగిపోవలసిందని లేకపోతే సర్వనాశనానికి సిద్ధంకమని ఎలిసెటం యిచ్చామ 40 గంటల గడువును ప్రకటించారు.

సానా ప్రాంతంలో చెలరేగిన పోరాటంలో 300 మంది రిపబ్లికన్ సైనికులు మరణించారు.

అయితే ఈ వార్త యెమెన్ అధికార వర్గాలద్వారా ధృవీకరణ లభించలేదు.

సానాలో కర్ఫ్యూ విధించినట్టు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. రాయలిస్టు దళాల దాడిని రిపబ్లికన్ దళాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్టుకూడా టాస్ ప్రకటించింది.

సానాలో రిపబ్లిక్ దళాలలోకి వలంటీర్లను సమీకరిస్తున్నట్టు కూడా ఆ వార్తా సంస్థ వెల్లడించింది.

లోకంతీరు

"పండక్కి పట్టు చీర కొంటానని మాట ఇచ్చానుకో. కాని, ఆ మాట ప్రకారం చేస్తానని హామీ ఇవ్వలేదుగా."

"భలేవారండి మీరు! మంత్రి కాదగిన లక్షణాలన్నీ మీలో వున్నాయి."

విజయవాడలో మావో పోస్టర్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 8—మావో భావాలను ప్రకటించే ఎర్ర పిరాతో చేతితో వ్రాసిన పోస్టరు నేడు విజయవాడలో ప్రత్యేకంగా అనేక భవనాల గోడలపై వెలిశాయి.

"నేటి బెంగాల్ దమనకాండ చేసింది" అనే శీర్షికతో మావో ఆలోచనల నుంచి మూడు నూక్తులను ఈ పోస్టర్లలో ప్రచురించారు. మార్క్సిస్టు ఆదిపత్యాన ఇక్కడగల ఒక వార్తా పత్రిక వీటిని ఇటువల తెలుగులో అనువదించి ప్రచురించింది.

ఈ క్రింది సూక్తులు పోస్టర్‌లో ఉటంకించారు. "రాజకీయాధికారంతుపాకీవల్లనే వచ్చింది." "ప్రజాసైన్యం లేకుండా ప్రజల కేమీవుండదు." "గ్రామీణులు కష్టజీవులు, తుపాకి ఇలంతో మాత్రమే సామ్రాజ్య భూస్వాములను ఓడిస్తారు" చైర్మన్ : మావో.

రాజాజీ 90 వ జన్మ దినోత్సవం

మద్రాసు, డిసెంబర్ 8— శ్రీ సి. రాజగోపాలాచారి నేడు తొంబదవ పంచత్సరంలో ప్రవేశించారు. వారి మిత్రులు, [illegible] మానులు పలువురు నేటి ఉదయం [illegible] తాలాన్ [illegible] అభినందించారు.

ఢిల్లీలో ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన

హిందీయేతర ప్రజలపై దౌర్జన్య చర్యలు జరగలేదని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన సందర్భంలో ఢిల్లీలో హిందీయేతర భాషలు మాట్లాడేవారిని కొట్టినట్టు వచ్చిన వార్తలను హోం శాఖ సహాయ మంత్రి శ్రీ వి. వి. శుక్లా నేడు ఖండించారు.

అధికార భాషా సవరణ బిల్లు పరిశీలనకు ప్రక్కకు నెట్టి రాజధానిలో ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళనపై లోకసభలో సమగ్ర అత్యవసరంగా ఉద్రేకంతో చర్చ ప్రారంభించినప్పుడు శ్రీ శుక్లా ఈ ప్రకటన చేశారు.

ఢిల్లీ పాలకవ్యవస్థ ఇచ్చిన సమగ్ర వివరణ ప్రకారంగా శ్రీ శుక్లా ఒక ప్రకటనచేస్తూ సమస్యలో పాల్గొనడానికి నిరాకరించిన విద్యార్థులపై చదువు మధ్యలోనే రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించకుండా తలవని అన్నారు. సమ్మె జరుపుతున్న విద్యార్థులు నిరాహారదీక్షలు కూడా చేశారు. అయితే హిందీయేతర భాషలు మాట్లాడేవారిపై హింసాత్మక చర్యలు జరిగినట్టు సంఘటనలు ఏవీ లే

1967 డిసెంబర్ 9 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ అష్టమి
అష్టమి: సా॥ 4.13 పూర్వాభాద్ర: రా॥ 12.27
శేష వర్జ్యం: ఉ॥ 7.21 వరకు

1967 డిసెంబర్ 10 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ నవమి
నవమి: సా॥ 5.39 ఉత్తరాభాద్ర: రా॥ 2.32
వర్జ్యం: ఉ॥ 10.54 నుంచి 12.37 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

నదీజలాల వివాదం

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని నదీజలాల వివాద శాసనం ప్రకారం పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం విముఖం కాదని మొన్న కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగారు లోకసభలో ప్రకటించడం ముదావహం.

అయితే, ప్రస్తుతం ఈ వ్యవహారం ప్రధాని సమక్షంలో వుంది. చాల ఆలస్యం జరిగిన తర్వాత ఈ వివాదాన్ని స్వయంగా పరిశీలించడానికి ప్రధాని నిశ్చయించారు. ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను సమావేశం చేసి ఒకసారి చర్చలు జరిపారు. ఆ చర్చలలో ఎవరి అభిప్రాయాలను వారు వివరించడమే తప్ప, సమాధానం కుదరలేదు. మరొకసారి సమావేశం జరపాలని ప్రధాని ఆలోచిస్తున్నారు.

ఈ లోగా నదీజలాలకు సంబంధించిన వివరాలు కొన్నిటిని నిపుణులచేత సేకరింపజేస్తున్నారు. నిడులో మొత్తం నీరెంత, దాన్ని వాడుకునేందుకు ఎంతవరకు మళ్లించవచ్చు, నాగార్జున సాగర్ పై ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న క్రెస్ గేట్లకు వైసూరు, మహారాష్ట్రలు తెలుపుతున్న అభ్యంతరాలు ఎంతవరకు సమంజసమైనవి మొదలైన విషయాలు వివాదగ్రస్తమైన నదీజలాలను గురించిన వివరాలు సేకరించడంగానే కేంద్రమంత్రులు ప్రధాని ఆధ్వర్యాన తిరిగి సమావేశమై చర్చలు జరుపుతారు.

ఆ చర్చలు కూడా విఫలమైతే, అప్పుడు అత్యవసరంగానే ఈ సమస్యను రాష్ట్రాంతర్మధ్య నదీజలాల వివాదాలకు సంబంధించిన చట్టం ప్రకారం పరిష్కరించవలసి వుంటుంది. ట్రిబ్యునల్ ఏర్పాటు మొదలైనవి జరగవలసి వుంటుంది.

మైసూరు కొంతకాలంగా అట్టి ఏర్పాటును కోరుతున్నది. కాని, కేంద్రం ఇందుకు వైముఖ్యం చూపిస్తున్నది. చట్టబద్ధమైన పద్ధతివల్ల, వివాదంపై నిష్పాక్షికమైన తీర్పు వచ్చినప్పటికి, రాష్ట్రాల మధ్య స్పర్థలు మిగిలిపోగల ప్రమాదం వున్నదని, అందువల్ల సంప్రతింపుల ద్వారా, సర్దుబాట్ల ద్వారా పరిష్కారమే ఉత్తమమని కేంద్రం భావిస్తున్నది. ఈ దృష్టితోనే అది ఇన్నేళ్లుగా పరిష్కార కృషి చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సంప్రతింపులే ఉత్తమ మార్గమని భావించింది. మైసూరు, మహారాష్ట్రలు మాత్రమే మాటి మాటికి కోర్టుల ప్రసక్తి తీసుకువచ్చి బెదరిస్తున్నవి.

సంప్రతింపుల ద్వారా మరొక ప్రయత్నం చేసి చూడాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంటే మంచిదే. కాని, అది కుదరనప్పుడు ట్రిబ్యునల్‌కు నివేదించడమే మార్గాంతరం. ఇన్నాళ్లుగా ఈ మార్గానికి విముఖంగావున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అందుకు సుముఖతను వ్యక్తం చేసినందుకు హర్షించాలి.

నదీజలాల సంపకం గురించిన ఆంధ్రప్రదేశ్ వాదాన్ని ఇక్కడ చర్విత చర్వణంగా చెప్పవలసిన పనిలేదు. మన వాదం సబబైనదని మనమే కాక, ప్రధానితోసహా పెక్కుమంది పార్లమెంటు సభ్యులు, తదితరులు నమ్ముతున్నారు. అందువల్ల ట్రిబ్యునల్‌కు నివేదించి దానికి మనం వెనుదీయనవసరం లేదు. ఈ పని త్వరగా జరిగే అవకాశం వుంటే దాన్ని ఆహ్వానించాలి కూడా.

శ్రీ నిజలింగప్ప ఎన్నిక

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ నిజలింగప్పను అభినందిస్తున్నాము.

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఈసారి ఎన్నిక అనివార్యమని భావించిన జడాలు లేకపోలేదు. నిజానికి, కాంగ్రెసువంటి ప్రజాస్వామిక సంస్థలో అధ్యక్ష పదవికి ఎన్నిక జరగడంలో అనౌచిత్యం ఏమీ లేకపోగా, అది సంస్థలోని చైతన్యానికి, ప్రజాస్వామిక దృక్పథానికి దర్పణమే అయివుండేది.

అయితే, ఇప్పుడు కాంగ్రెసు పరిస్థితి లోగడవలె లేదు. విభేదాలతో, విద్వేషాలతో, వైమనస్యాలతో అది నేడు దుర్బలమైపోయింది. ఈ పరిస్థితిలో అధ్యక్ష పదవికి పోటీ జరిగివుంటే, అది దానికి మంచిచేసి వుండేదో, చెడుగా పరిణమించి వుండేదో చెప్పలేము.

ఏమైనా, కాంగ్రెసు కొత్త అధ్యక్షుని మార్గం కంటకావృతమైనదే. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు అధికారంలో వున్నాయి. తరచుగా పార్టీలు మారే శాసన సభ్యులవల్ల, కాంగ్రెసేతర పక్షాలలో అనైక్యం వల్ల అవి నవ్యంగా, నడవవలసిన పద్ధతిలో నడవడం లేదు. కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలోనైనా ఆ పార్టీ పూర్వమంత బలీయంగా లేదు ఈ పరిస్థితివల్ల దేశంలో రాజకీయ సుస్థిరతకు భంగం కలుగుతున్నది. అందువల్ల దేశంలో పెద్ద పార్టీగా, పరిపాలనానుభవం కల పార్టీగా కాంగ్రెసుపై గురుతర బాధ్యత పడుతున్నది. కాంగ్రెసులోని నైతిక విలువలు మరింత దిగజారకుండా, కాంగ్రెసువాదులలోని మనోనిబ్బరం మరింత సడలకుండా చూడడం కొత్త అధ్యక్షుని తక్షణ బాధ్యత.

శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నిక కావడాన్ని బట్టి ఆయన పంసలోని అన్ని వర్గాల ఆదర విశ్వాసాలకు పాత్రులని స్పష్టపడుతున్నది. మద్రాసుకు కామరాజ్‌వలె మైసూర్‌కు ఆయన పర్యాయపదంగా పరిణమించారు. పరిపాలనాదక్షుడుగా కూడా ఆయన ఖ్యాతిని గడించారు. ఇటు ప్రభుత్వ సమస్యలు, అటు కాంగ్రెసుసంస్థ సమస్యలు ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. అందువల్ల, కాంగ్రెసువాదులు తనపై పెటుకున్న ఆశలకు అనుగుణంగా ఆయన కాంగ్రెసును పటిష్ఠం చేయగలిగినప్పుడే ఏకగ్రీవంగా ఆయనఎన్నికకు సార్థక్యం చేకూరగలదు.

పట్టిపురాణి, పరిచారిక

హిందీ పటపురాణిట. మిగిలిన ప్రాంతీయ భాషలు మామూలు రాణులట. ఇంగ్లీషు పరిచారికట. లోకసభలో పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ మొన్న ఈ పోలిక తెచ్చారు.

ఆయన అభ్యుదయవాదికదా? సామ్యవాదికదా? బహుభార్యాత్వాన్ని సమర్థిస్తున్నారా? ఒకవేళ సమర్థిస్తే, ఒకరికి పటపురాణిగా ఎక్కువ స్థానం, మిగతావారికి మామూలు రాణులుగా తక్కువ స్థానం, మరొకరికి పరిచారికగా ఇంకా తక్కువ స్థానం ఇవ్వడం, తరతమాలను ఎంచడం సామ్యవాదం కాగలదా?

సామ్యవాదాన్ని అటుంచి శ్రీ నాథ్ పాయ్ తీసుకువచ్చిన సామ్యం వాదాన్ని చూద్దాం. రాజ్యాంగం హిందీని అధికార భాషగా నిర్ణయించినా, పటపురాణిగా ఎంచదగిన అంశాలు దానిలో ఏమీ లేవు. మిగతా రాణులకంటె అది పొడిచేసిందేమీలేదు. మిగిలిన దేశభాషల కంటె ప్రాచీనతలో కాని, సాహిత్య సంపదలో కాని హిందీ ఎక్కువ తిన్నదేమీ లేదు.

ఇక ఇంగ్లీషును పరిచారికగా జమకట్టి, దానిపట్ల కొందరు మోజు చూపుతున్నటు శ్రీనాథ్‌పాయ్ విమర్శించారు. ఇంగ్లీషు పరిచారికే కావచ్చు కాని, దానికున్న ఆకర్షణ ఏ రాణికి లేదు. అంత ఉపయోగకరమైంది కూడా మరొకటి లేదు.

ఉన్నత విద్యాభ్యాసానికి, అధికార వ్యవహారాలకు, అంతర్జాతీయ సంబంధబాంధవ్యాలకు ఇంగ్లీషు ఉపయుక్తమైనంతగా మరొకటి కాదు. ముఖ్యంగా, పరస్పరం కీచులాడుకునే రాణుల మధ్య సయోధ్యకు, ఒక రాణి చెప్పే దాని మరొక రాణి అర్థంచేసుకొనడానికి ఈ పరిచారికే మధ్యవర్తివలె పనిచేస్తుంది. అందుకే దేశ హితాన్ని కోరేవారికి దానిపట్ల మోజు.

భుట్టో కొత్త పార్టీ అయూబ్‌కు సవాల్ కాగలదా?

విదేశాంగ మంత్రిత్వం నుంచి భుట్టోకు వుద్వాసన జరిగినప్పటినుంచి అయూబ్ - భుట్టోల రాజకీయ వైరుధ్యాల వివరయమై వివరీతమైన వూహాగానాలు వినవస్తుండేవి. భుట్టో తీవ్రమైన అతివాది అయిపోయినాడని, బహుశా కమ్యూనిస్టు పార్టీతో కలిసిపోతాడని వార్తలను కూడా పాకిస్తాన్ పత్రికలు ప్రాస్తుండేవి.

కాని, పాకిస్తాన్‌లో కమ్యూనిస్టు పార్టీ బలం నామమాత్రమే. దీనికితోడు పాకిస్తాన్‌లో కమ్యూనిస్టు పార్టీ నిషేధింపబడింది. ఏదైనా అతివాద పార్టీలకు బలం అంటూ ఉంటే అది తూర్పు పాకిస్తాన్‌లోనేగాని పశ్చిమ పాకిస్తాన్‌లో లేదు. ఈకారణాలవల్లకమ్యూనిస్టులు తూర్పుపాకిస్తాన్‌లో బలంగా వున్న నేషనల్ అవామీ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలలో నేషనల్ అవామీ పార్టీ బాగా అతివాద పార్టీ. చైనా-రష్యాల తగాదా పెద్దదయి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి పోవడంతో తూర్పు పాకిస్తాన్ కమ్యూనిస్టులలో అంతర్గత సంఘర్షణ పెద్దదయింది. ఇప్పుడు అవామీ పార్టీలో అంతర్గత పైరుధ్యానికి దారితీసింది. చైనా-పాకిస్తాన్ ఐక్యత వల్ల అయూబ్‌ను బలపరచి, పాకిస్తాన్‌తో అమెరికా మైత్రిని భగ్నం చేస్తూ, ఇండియాపై దండయాత్రకు సంబంధం కావాలని, భారతదేశంలో అంతర్గత విప్లవానికి అన్ని విధాల తోడ్పడాలని చైనా అనుకూల వర్గవాదం. అయితే, రష్యావర్గం గిలంతులో ఎ. డి. అమెరికాకు వ్యతిరేకంగా అల్లర్లు చెయడానికి సిద్ధమైనా, అయూబ్‌ను బలపరచడానికి ఇష్టపడడం లేదు. ఈ గొడవలన్నీ తిలుకోలేకనేమో, భుట్టో స్వయంగా సొంత పార్టి నెలకొల్పాడు. పాకిస్తానీ పీపుల్స్‌పార్టీ. దాని పేరు. ఈ పార్టీ ప్రకటించిన ప్రణాళికను పరిశీలిస్తే పేర్కొన్న విషయం స్పష్టమవుతుంది. భారతదేశంపై దండయాత్ర చేయకూడా కాశ్మీరీలను స్వాధీనం చేసుకోవాలని, ఇందుకు అవసరమైతే చైనాతో కలిసి కూడా యుద్ధం చేయాలనే ధ్యేయం విపరీతమైనది.

భుట్టో పుట్టుపూర్వోత్తరాలు

అయూబ్ - భుట్టోల విరోధ పైరుధ్యాలను పరిశీలిస్తే ఈ విషయాలు మరింత స్పష్టమౌతాయి. శ్రీ భుట్టో భారతదేశంలో వున్న జునాగఢ్ నవాబ్ కుమారుడు. ఆయన తల్లి హిందూ స్త్రీ. 1952 వరకు అయన చదువుకొనే వున్నాడు అమెరికా, లిబనాన్‌లో వున్నాడు ప్రస్తుత న్యాయశాస్త్రంలో ఉత్తీర్ణుడయ్యాడు. కొంతకాలం లండన్ లా కాలేజీలో లక్చరరుగా వుండేవాడు. తర్వాత కరాచీ హైకోర్టులో ప్రాక్టీస్ చేశాడు. 1958 వరకు జెనీవాలో పాకిస్తాన్ ఎంబసీలో వుండేవాడు. పాకిస్తాన్‌లో పాశన సైనిక కుట్ర తర్వాత అయూబ్ ఖాన్ అధికారానికి రావడం, భుట్టోను మంత్రివి చేయడం జరిగింది.

1963 లో విదేశాంగ మంత్రి మహమ్మదాలీ (బోగ్రా) మరణించిన తర్వాత భుట్టో విదేశాంగ మంత్రి అయినాడు. పాకిస్తాన్‌లో ప్రసిద్ధిచెందిన రాజకీయ నాయకుడు. ఒక చౌకబారు కోటాను చేపట్టాలనుకుంటాడు. కాశ్మీర్ పేరుతోనో ఇస్లాం పేరుతోనో ద్వేషాన్ని రెచ్చగొట్టి, ఉధృతమైన ఇండియా వ్యతిరేకిగా వుండాలి. ఇలాంటి దిట్టాతో ఏబల నిర్వర్తిస్తే బాధలను మరిపించి, ప్రజల అసంతృప్తిని ఇండియాపై మరిలించి సమర్థించవచ్చు.

ఈ సందర్భంలో భుట్టో అగ్రగణ్యుడు. అవకాశవాదితనంగా ప్రవర్తించి పదవిలోని వీరి ద్వేషాన్ని రెచ్చగొట్టి గరిగిన అస్త్రం ఉపయోగపడుతుంది. బాలా శ్రద్ధ పదవిలేనే శక్తి సామర్థ్యాలు పుష్కలంగా వుంటాయి. ఉదారంగా ధనం ఇప్పిస్తుంటాయి. ఈ కారణాలవలన యువకులలో, విద్యార్థులలో, బుద్ధిజీవుల వర్గాలలో బాగా పేరుకలిగి వుండే రాజకీయ నాయకుడు. మంత్రిగా గొప్ప ప్రజాదరణను గడించాడు. ఇండియాతో పాకిస్తాన్ యుద్ధం చేసిన కాలంలో ఇండియా పక్షంలో రాజీ లేని పోరు కావాలని కఠినమైన ధోరణిని చేపట్టాడు కాపు మరింత ప్రసిద్ధిచెందినట్టు పాకిస్తాన్ ఎత్తికలు వ్రాశాయి కూడా.

భారతదేశంలో పేద పెడుతూ చైనాకు దూరంగా ఉండడంలో అర్థంలేదని, చైనాతో సంధిని కుదర్చింది భుట్టో కావున అతివాద ప్రభావంలో వుండే వర్గాలు భుట్టో అనుచరులుగా మారాయి. చైనాతో సంబంధాలు, అమెరికాతో పేచీ మొదలగాటి స్థితికి వెళ్ళకూడదని అయూబ్ అభిప్రాయపడ్డాడు. అమెరికాతో సంబంధాలు పదిలంకో పలపడవిస్తూ చైనాతో సమ్మిళితమవాలని వాదం భుట్టో చేశాడని, భుట్టోను మంత్రి పదవినుంచి తొలగించడానికి ఇదొక కారణమని పాకిస్తాన్ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. వీరిద్దరి మధ్య పైరుధ్యం ఏర్పడినా తెగతెంపులకు లాగడానికి కారణం. తాష్కెంటు ఒప్పందం భారత, పాకిస్తాన్ సంబంధాలనేవి విషయజ్ఞులు భావిస్తున్నారు.

తాష్కెంటు ఒప్పందం ఆనర్థదాయకమైనదని, కాశ్మీర్ విషయంలో కచ్చితమైన వైఖరి లేకపోవడం పాకిస్తాన్ చేసిన త్యాగాన్ని విధుయోగం చెయ్యడమేనని భుట్టో నిమ్మకం నైతిక నాయకుడుగా అయూబ్. నియారికొంటు, లాహోర్ మొదలైన వదిలించుకొనడం అవసరమనుకొంటే కాశ్మీర్ సమస్యపై ఇండియాను లొంగదీయకుండా ఒప్పందం చేసుకొనడం దేశగౌరవాన్ని అమ్మివేయడంగా భుట్టో చిత్రించాడు. అందువల్ల భుట్టోను అకస్మాత్తుగా చందిన పాకిస్తానీలు వీరుడుగా భావించడంలో ఆశ్చర్యంలేదు. 1966 లో తాష్కెంటు ఒప్పందం కాగానే ఎదని నుంచి పైదొంగ కొంతకాలం మౌనంగా వుండిపోయిన భుట్టో—పాకిస్తాన్ ప్రతిపక్షనాయకులతో రహస్య మంతనాలు చురుకుగా ప్రారంభించాడు. అయూబ్‌ఖాన్ సరిపాలన విరసంకళ, విదుంత్వత్వమే గాక, తీవ్రమైన ఆర్థికవృద్ధి నిరోధకమైనదని భుట్టో విమర్శకు పూనుకున్నాడు.

తమాషా ఏమిటంటే, భుట్టో అతివాదులతో కాకుండా కడుడుగ్గిన మితవాదులకు కూడా నాయకుడయ్యే పరిస్థితి నిర్మితమవుతుంది. తీవ్రమైన భారతదేశ ద్వేషం, రాజీలేని దండయాత్ర మతోన్మాదులను, సంకుచిత జాతీయవాదులను సంతృప్తిపరచగలుగుతుంది. నిరంకుశత్వాన్ని, నియంతృత్వాన్ని కర్కశమైనదిగా ఖండించడం, నిస్పృహ, నిరాశతో కమిలిపోతున్న ప్రతిపక్షీయులను సంతృప్తి పరుస్తుంది. చైనాను బలపరుస్తూ, చైనా ఒత్తిడి పాకిస్తాన్‌ను క్లిష్ట సమయంలో తోడ్పడాలిగిన విధ్వంసకరమైన మిత్రుడని చెప్పడం ద్వారా చైనాను కూడా సంతృప్తిపరుచుతాడు. అతివాద శక్తులు సంతృప్తి పడకపోయినా ఆ వర్గంగా అన్ని రకాల ప్రజలను ఆకర్షించి ప్రతిపక్షాలను ఏకం చేసే సాధనంగా భుట్టో. అయన పార్టీ అయిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పనికిరావచ్చు. ●

అయూబ్ దౌర్బల్యం

తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ ఇప్పటికే బలహీనంగా ఉన్నాడు. గత ఎన్నికలలో తూర్పు పాకిస్తాన్‌లో 52 సీటులు మాత్రమే అయనకు దక్కాయి. కాని, పశ్చిమ పాకిస్తాన్‌లో 75 సీటులు వచ్చాయి. భుట్టో గత ఎన్నికలలో అయూబ్‌ను బలపరచాడు. అయూబ్‌కు ఎక్కడియలో బలం ఉందనుకుంటున్నాడో భుట్టో అక్కడే బలంగా వున్నాడు. అందువల్ల భుట్టో తన బలాన్ని తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్ పై వున్న వ్యతిరేకతతో కలిపగలిగితే అయూబ్‌ఖాన్ ఇబ్బందులో పడక తప్పదని పాకిస్తాన్ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎవరినైతే తాను రాజకీయరంగంలో పెంచి, ప్రధానమైన విదేశాంగ శాఖను చేతులలో పెట్టి పైకి తెచ్చాడో, తుదకు ఆ భుట్టోయే తనకు సవాలు అవుతాడని అయూబ్ ఊహించి వుండడు. భుట్టో రాజకీయరంగంలో చాలా దుడుకైన, చక్కటి చెయ్యిగా ఎలా పేరుకొందాడో. అయూబ్‌ఖాన్ వ్యవహారాలు పైకి కనుపించినంత తతిమనుడు, క్రూరుడు అనేది పరిశీలించి చూడలేము. దీనికి తోడు పాకిస్తాన్‌లో కుదించబడిన పంకుచిత రాజ్యాంగ వ్యవస్థ వుంది. ఈ పరిధిలోనే భుట్టో పని చెయ్యవలసి వస్తే పరిణామాలు చవ్వడం కష్టం. లేక అయూబ్ పై వ్యతిరేకత, భుట్టోపై అభిమానం పెల్లుబికి పోవడం ప్రజాస్వామ్యం కూడా ప్రభావం తీసుకురాగలిగితే పరిస్థితి ఇంకొకరకంగా తయారుకావచ్చు. ఏమైనా అయూబ్‌ఖాన్‌కు అంత్యంలో భుట్టో ప్రమాదకరమైన సవాలు కాగలడు.

—జి. సి. కొండయ్య

వార్తలలోనివ్యక్తి

"తొమ్మిది పదులు" పూర్తిచేసిన

శ్రీ రాజగోపాలాచారి

నేటితో 90 వ సంవత్సరంలో అడుగిడిన శ్రీ రాజగోపాల రాజగోపాలాచారి కాంగ్రెసు పరివారి మొదటి మంది "ప్రేమ" సంటివారని చెప్పవచ్చు.

"మేధావి" లో అయనకు దీటయిన రాజకీయవేత్త కాంగ్రెసువారిలో ఎవ్వరూ, ఇప్పుడూ లేకపోయింది. అయితే ప్రత్యేక విశేషాలు ఏర్పాటుకాక కార్యకలాపాలలో కంటె ఏర్పాటయిన కార్యక్రమాలలో హెచ్చుగా పాల్గొనబడ్డారని అయన విమర్శకులు అన్నప్పటికీ, అయన దూరాలోచన, లివిపత్తులకి తొంగిచూడగల శక్తి ఎవరైనా కాదనలేరు. దూరాలోచన దురాలోచన అని కొందరు ఆరోపణ కున్నా, దేశవిభజన, సంకీర్ణ రాష్ట్రనిర్మాణం మొదలైన వాటి విషయంలో అయన తొలి అభిప్రాయాలే సరియని, అయిన దూరదృష్టికి అని కార్యాచరణలో కనిపించాయి.

తొంభై సంవత్సరాలు వచ్చినా, రాజకీయంగా అయన ఎప్పుడూ నిద్రపోరనే చెప్పవచ్చు. ప్రతి సమస్యపై అయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చవలసిందే. అయన ఏ అభిప్రాయాన్ని వెలిబుచ్చినా, అది కార్యాచరణం కాదు. ఆ అభిప్రాయానికి అనుగుణంగా అయన పనిచేయ లేక అయన ఉద్యమాన్ని లేవదీస్తాడు. విసిగి టీకాలకు వ్యతిరేకంగా అయన అందోళన చేశాడు. అణ్వస్త్రాలకు ప్రతికూలంగా అయన మహోద్యమాన్ని నిర్వహించి చివరికి అమెరికా ప్రెసిడెంటి వద్దకు ఆ సమస్యపై రాయబారాన్ని నడిపారు. అలాగే పాకిస్తాన్ విభజనం అనివార్యమని, కాంగ్రెసు ముస్లీ లీగుతో రాజీపడాలని వాదించి, ఆ సమస్యపై కాంగ్రెసుతో 1942 లో తెగతెంపులు కూడా చేసుకున్నారు.

అయితా, తిరిగి స్వాతంత్ర్యం వచ్చేసరికి ఉత్కృష్టవిలువని అయనవే పరిణమించాయి. [illegible] రాజకీయ ప్రముఖులు ప్రధానులుగా పనిచేశారు. ఎన్నో [illegible] ఇండియా గవర్నర్ జనరల్, కేంద్ర హోంమంత్రి మరియు రెండవసారి మద్రాసు ముఖ్యమంత్రి వరకు - అన్నింటిని మించి అయన ఏకైక రాష్ట్రపతియగు గవర్నర్-జనరల్ ఇండియాకు ఆఖరి గవర్నర్-జనరల్.

రాజాజీ పర్యాగమోదీ, పర్యాకుడు. ఒకరి మెప్పుమెప్పులకు కొనసాగని అయన తన అభిప్రాయాన్ని దాచుకొడు. అవసరం తోచిన అభిప్రాయాన్ని అయన ఎన్నడూ దాచుకోలేదు ఎందరికో కోపం వచ్చినా, కుండబద్దలు కొట్టినట్టు తాన్ని ప్రకటించడం అయన ప్రత్యేకత. అందువల్లనే అయన అనేక మందికి పరోక్షి. ఎప్పుడూ ఏదో ఉద్యమాన్నో, ఎవరో నాయకుడినో మర్మించడమే పనిగా పెట్టుకున్నందువల్ల అయన చాలామంది విమర్శకు గురి అయ్యారు. అందువల్ల అయన స్వతంత్రపార్టీ స్థాపనవరకు ప్రజాదరణకు కాలేకపోయారు. స్వతంత్ర పార్టీ స్థాపన సంతరం అయన అధికారి అ పార్టీ కార్యకర్తలకు "పెద్దరి, పరిపక్వత, ఖుల, నెయ్యము" అయ్యారంటే అది అయన అర్థ శతాబ్దపు రాజకీయ రంగంలో విచిత్రమైన పరిణామమే. అదివరకు అయన కొద్ది మంది మధ్యవర్గ అభిమాన పాత్రుడే కాని, అశేష ప్రజల ఆరాధ్యదైవం కాదు. స్వతంత్ర పార్టీ స్థాపనతో అ లోటు కూడా తీరింది.

తిక్కకవిత్వంలో రాజాజీ పెట్టింది పేరు. ఎటకటలు. ఛలోక్తులు. హాస్యోక్తులు. వ్యంగ్యోక్తులతో అయన కాంగ్రెసు ప్రముఖులు చేస్తున్న లోపాలను ఎత్తి చూపుతుంటే, యువజనులు ఆకర్షింపబడ్డంలో ఆశ్చర్యం లేదు.

అయన స్వతంత్ర పార్టీని స్థాపించడం సంచలనం విచిత్రమైనదే. రంగాజీ వైతాళ రాజకీయాలంటే రాజాజీకి ఒకప్పుడు కొత్తగా ఏదో కావు. మనాలీ భోషలిలనుంచేఅయినప్పటికి గెలిచాడు. ఒకప్పుడు మనాలీని అయన ఎదిర్చి చేయించాడాని కూడా, అలాంటి రంగాజీ, మనాలీతో రాజాజీ కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించడం విజయం ఆశ్చర్యకరమేనని రాజకీయ పరిశీలకులు అంటారు.

ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజాజీ విస్పష్టకుడు. అదర్శప్రాయుడైన సరిపాలనాదక్షుడు. జీవితంలో అనేకరకాల విద్యా సంబంధమైన కార్యక్రమాలలో విజయోగిగా పని చేస్తూ వున్నా, అయన చేసిన విద్యాదాత్మక కార్యక్రమాలు సమయం లేక పోలేదు. వాటిలో మొదటిది—స్వతంత్ర పార్టీ వంటి బలిష్ఠమైన ప్రజాస్వామిక రాజకీయపక్షాన్ని స్థాపించడం.

రాజాజీ తమిళం, ఇంగ్లీషులలో ప్రసిద్ధ రచయిత ముఖ్యంగా ఇంగ్లీషులో రామాయణాలకు సముచిత సుబోధకమైన శైలిలో అయన రచించిన రామాయణ, భారత గాథలు, మరి పెక్కు గ్రంథాలు అనువాదరచయితగా ఖ్యాతిని పెచ్చిపెట్టాయి.

తొంభై సంవత్సరాల వయస్సులోకూడా పనిచేయడం. ఇదొక్కటి. పాలనాదక్షత, వ్యక్తిగత జీవితం, ఆదర్శప్రాయమైనదే గాక, తీవ్రమైన అభివృద్ధి నిరోధకమైనదని భుట్టో విమర్శకు పూనుకున్నాడు.

డాక్టర్ కె. ఎల్. రావు నాగార్జునసాగర్ ఆగమనం

నల్లమోతు, డిసెంబర్ 8— కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇన్నాళ్ళక్రితం వచ్చారు. ఆయన వెంట స్థానిక శాసనసభ్యులు శ్రీరాములు, పబ్లిక్ హెల్త్ అడ్వైజర్ శ్రీ పై. రామారావు, ప్రాజెక్టు అధికారులు స్వాగతం చెప్పారు.

నాగార్జునసాగర్ కాల్వలకు నీరు విడుదల చేయడానికి ముందు నీటి పారుదలకు తోడిపడుతుల చేస్తున్నట్టు మంత్రి గారు ప్రకటించారు. ఆ పనులకు ఈనీరు రాకపోవడం వల్ల పొలాలలో పడుతుంటే తోయాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రావుకు ఒక మెమొరాండం ఇచ్చారు. మంత్రి గారికి మహాకాలంగా నీళ్ళకోసం ఎదురుచూస్తున్న రైతులకు ఇబ్బందులు కలగకుండా చేయగలమని అన్నారు.

ఆ తర్వాత డాక్టర్ రావు ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం విద్యా ఇంచార్జ్ 640 అడుగుల ఎత్తువరకు పూర్తి అయినదని, మిగతా విద్యా ఇంచార్జ్ 44 అడుగుల ఎత్తుగల కొండ పూర్తి అయిన తర్వాత స్థానికులు నిర్మించి 44 అడుగుల ఎత్తుగల కొండ గేట్లు నిర్మించబడి వుండుచుంటే ఉద్యోగులు అయనతో చెప్పారు.

కృష్ణా డెల్టాకు నీరు మే 15 వ తేదీ వరకు అందేటట్లుగా చూడమని ప్రాజెక్టు అధికారి అడిషనల్ జనరల్ శ్రీ జి. ఎం. నరసింహారావు తెలియచేశారు.

అధికార భాషల సవరణ బిల్లుపై అపోహలు

నిరాధారాలని డాక్టర్ సేన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— తొలనా భాషగా ప్రాంతీయ భాషను ప్రభుత్వం సమర్థిస్తే దాని "మంచి చెడ్డలపై" ఆధారపడి వుంటుందని ఇది పొరుగున హిందీని రుద్దడానికి చేసే ప్రయత్నం కాదని విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ లోకసభకు విన్నవించారు. విద్యాసంఘం నివేదికపై జరిగిన తర్కానికి సమాధానమిస్తూ డాక్టర్ సేన్ ప్రజలపై హిందీనిరుద్దుతున్నారన్న "కొందరుమంతులు" వెలిబుచ్చే భయం, అధికారభాషల చట్టం సవరణను పర అమోదించినప్పుడు తొలగిపోగలదని అన్నారు.

యూనివర్శిటీ స్థాయిలో తొలనాభాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడంలో ఈ సవరణ తొడ్పడగలదని అయన చెప్పారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ భావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— అధికార భాషల బిల్లు హిందీయేతర ప్రజలను నెహ్రూ ఇచ్చిన హామీని చక్కబడ్డం చేస్తూ, హిందీ అభివృద్ధికరగు అవకాశాలను ఇస్తున్నదని మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సమితి అభిప్రాయపడుతున్నది.

అధికార భాషల సవరణ బిల్లుపై మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సమితి తనవైఖరిని స్పష్టంచేస్తూ ఎనిమిది అంశాలతో కూడుకున్న ఒక ప్రకటనను చేసింది. హిందీ అధికార సంధాన భాషగా ఉండితగినదని అన్ని రాష్ట్రాల శాసన పరిషత్ సంధాన భాషగా హిందీని నిర్ణయించేవరకు ఇంగ్లీషు అనుసంధానంలో ఉంటుందని కేంద్ర సమితి ఈ ప్రకటనలో పేర్కొన్నది.

ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన

ఫిరోజాబాద్‌లో కొల్పులు జరపగా ఒక ప్రధ్యార్థికి గాయాలు

అగ్రా, డిసెంబర్ 8— ఫిరోజాబాద్‌లో ఒక దుకాణం వద్దగల ఇంగ్లీషు సైన్ బోర్డును లాగివేయడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థులపై ఆ దుకాణదారుడు కొల్పులు జరపడంవల్ల ఒక విద్యార్థి గాయపడ్డాడు.

సైన్ బోర్డును తొలగించడానికి తన దుకాణంపైకి ఎక్కుతున్న ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులను చూసి, ఆ దుకాణదారు పిస్టల్‌తో కొల్పులు జరిపాడు. ఇక్కడికి చేరిన వార్తను బట్టి తెలుస్తున్నది.

గాయపడిన విద్యార్థిని ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు. దుకాణదారుని అరెస్టు చేశారు.

మంత్రిపర్గ సహచరులకు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— అధికార భాషా (సవరణ) బిల్లుకు సంబంధించి మిత్రపక్షాలు లేవనెత్తిన కాంగ్రెసువారి కార్యవర్గ సమావేశంలో ఒక అంగీకారానికి రావడం జరిగిందని తమ మంత్రివర్గ సహచరులకు ప్రధాని ఇందిరా గాంధీ చెప్పినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసుకు సంబంధించి రాజకీయ వ్యవహారాలకు సంబంధించిన విభాగం అధికారి పదవికి రాజీనామా చేసిన శ్రీమతి గాంధీ అన్నట్టు తెలుస్తున్నది. ఇప్పుడు అధికార భాషాబిల్లు తేలకపోతే ప్రాణం కాపాడుకోవడం కష్టమని ఆయన అన్నారు.

భూసమస్య పరిష్కార ఆవశ్యకత

జయప్రకాశ్ నారాయణ్ హెచ్చరిక

పాట్నా, డిసెంబర్ 8— భూ సమస్యను పరిష్కరించకపోతే దేశంలో అశాంతం, గందరగోళం వ్యాపిస్త

సైన్యానికి సాధన సామగ్రి చేరవేత

ఎ.ఎస్.సి. దళం కృషికి రాష్ట్రపతి ప్రశంస

బెంగళూరు, డిసెంబరు 8—

ఆర్మీ సర్వీస్ కోర్ (ఎ. ఎస్. సి.) గతంలో ప్రదర్శించిన శౌర్యగవిరితి, అద్భుత సాహసకృత్యాలతో సాధించిన విజయాలను రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రశంసించారు.

రాష్ట్రపతి నేడు ఇక్కడ ఎ. ఎస్. సి. కి కొత్త ఎజాకను అందజేస్తూ, గత సంప్రదాయాలను నిలబెట్టడమే గాక, దేశ భద్రతను, గౌరవాన్ని పెంపొందించడంలో ఈ ఎజాక వారికి ఉత్తేజాన్ని కలిగించగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

ఎ ఎస్. సి. కార్యకలాపాలు వరిధి మిక్కిలి విస్తారమైనది. యుద్ధంలో వివిధ యోగదేశ సర్వకళ్తులు వీరద్వారానే అందుతాయని ఆయన అన్నారు. మంచుతో నిండి వున్న ప్రాంతాలలో వున్న రక్షిత దళాలకు ఆహార పదార్థాలను అందజేయడం వీరి కార్యక్రమాలలో ఒకటి.

శత్రువులు జరిపించే అగ్నివర్షాన్ని లెక్కచేయకుండా, ప్రకృతివిరుద్ధమైన పరిస్థితులకు జంకకుండా వీరు అవిశ్రాంతమైన సాధన – సామగ్రిని అందజేసే విధిని నిర్వహిస్తూ వుంటారని ముందుగా సిద్ధంచేసుకొని వచ్చిన ప్రసంగపాఠంలో రాష్ట్రపతి వివరించారు.

1760 లో ఈ దళాన్ని ప్రారంభించినది మొదలుగా గత రెండు వందల సంవత్సరాలుగా ఎ. ఎస్. సి. అద్భుతమైన కృషిని ప్రదర్శించినదని ఆయన పేర్కొన్నారు.

ఎ. ఎస్. సి కి పతాక ప్రదాన ఉత్సవం విశేషాలను పేకరించే క్రమిత్రం వచ్చిన పత్రికా ప్రతినిధులు ఫొటోగ్రాఫర్లతో సహా రాష్ట్రపతి పరికి రావడానికి ముందే వాకోట్ చేరారు.

పత్రికా ప్రతినిధులందరకు సీట్లు ఏర్పాటు చేయలేదు. పైగా ఎలో ఒకచోట ఊర్చున్న కొందరిని ఒకచోట నుంచి మరొక చోటికి, అక్కడినుంచి మరల వేరొకచోటికి, నెట్టడం జరిగింది.

కొందరిని ఉదయం మంచులో తడిసిన కుర్చీలలో కూర్చొనవలసిందిగా కోరారు.

ముందు వరసలోని కుర్చీలు బోపాలో కొందరు ఎలేకరులు కూర్చుని వుండడం చూసిన ఒక సీనియర్ సైనికోద్యోగి "ఎ ప్రెస్ లీగ్ గొంతో బలవా" (ఈ విలేకరులు వెళ్ళగొట్టండి) అని అన్నారట. ఈ మాట వినిపించి పత్రికా ప్రతినిధుల బృందం మొత్తం ఆ ప్రాంతం నుంచి వాకౌట్ చేశారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసునుంచి ఎ. ఎస్. సి. వరకు వాహనాలలో తీసుకొని రాబడిన విలేకరులు తమ తమ కార్యాలయాలకు రెండు మైళ్ళ దూరం కాలినడకను వెళ్ళారు.

రాష్ట్రపతి వచ్చేవరికి ఒక్క విలేకరి కూడా లేరు.

దేవెరి-పరిచారిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—హిందీ పత్రిక దేవెరి అని, ఇతర భారతీయ భాషలు సహదేవేరులని, భారతీయ భాషలకు ఇంగ్లీషు ఎదారికవంటిదని నేడు లోకసభలో భాషా బిల్లుపై చర్చించిన అనుసరించవలసిన పద్ధతిపై జరిగిన వాగ్వివాదం సమయంలో ఎ. ఎస్. ఎం. సత్యుడు శ్రీవాత్సాయి అన్నారు.

"హిందీకి మన జీవితంలో ఒక స్థానం వుంది. అది దక్షిణ ద్వారా కల్పించబడింది కాదు. భారతీయుల ప్రేమానురాగాలు దానికి ఒక స్థానాన్ని కల్పించాయి." అని ఆయన అన్నారు.

దురదృష్టవశాత్తు కొందరు దేవరికి బదులు పరిచారికపట్ల ఎక్కువ అనురాగం చూపుతున్నారని ఆయన అన్నారు.

తెలంగాణాలో విద్యార్థుల సమ్మె

పెద్ద ప్రాంతాలలో విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8—బ్యూషన్ ఫీజు హెచ్చింపుకు నిరసనగా తెలంగాణాలో ప్రాంతంలోని విద్యార్థుల ఆందోళన సమసిపోతున్నట్టు వేళ్ళకాలకు అందినవార్తలల్లా తెలుస్తున్నవి.

నగరంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు మాత్రం విద్యార్థులు తరగతులకు హాజరు కానందువల్ల ఎలుచేయడం, మొహిదీపట్నం, మోషాంజహాల్ ప్రాంతాలలో చెదురు మదురుగా తలమదనలు జరిగినవి.

అదిలాబాద్ జిల్లా బిర్కిలో సమ్మె విరమించగా, అదిలాబాద్ పట్టణంలో మాత్రం ఇప్పటికీ కొనసాగుతున్నది. బన్నూరు జిల్లాలో క్రమంగా సమ్మె కొనసాగుతున్నది. నల్గొండలో పాఠశాలలను మూసివేశారు.

వరంగల్లులో విద్యార్థులు విన్న తరువాతలకు హాజరుకాగా, ముదిగుండ మరికొన్ని ప్రాంతాలలో సమ్మె కొనసాగుతున్నది.

వరంగల్లులో జరిగిన విద్యార్థుల సమావేశంలో సమ్మె విరమించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన రాష్ట్రమంత్రి డాక్టర్ టి. ఎస్. మూర్తి, శ్రీ. ముత్యాలరెడ్డి గారలు ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, ప్రాంతీయ సంఘాలకి నివేదించి విద్యార్థులకు సిద్ధ ఏర్పరిచారు.

విదేశాలకు అయుధాల సప్లయి

అమెరికా పెనెట్ చే బిల్లు ఆమోదం

వాషింగ్టన్, డిసెంబరు 8 — అభివృద్ధి చెందుతున్న దేశాలకు అధునాతన ఆయుధాలను సప్లయి చేయడానికి దోహదంచేసే విశేష సహాయం బిల్లును అమెరికా సెనెట్ నిన్న ఆమోదించింది.

ఈ బిల్లు ద్వారా అమెరికా ప్రెసిడెంట్ 3.7800 లక్షల డాలర్ల విలువగల యుద్ధాలను ఓదేశాలకు సప్లయి చేయవచ్చు.

విదేశ నిధుల అక్రమ వినియోగం

(1 వ పేజీ తరువాయి)

వి. ఐ. ఎ. నుంచి డబ్బు తీసుకుంటున్నట్టు ఒప్పుకొన్న ఒక హాంగ్కాంగ్ సంస్థలో శ్రీ అశోక్ మెహతాకు సభ్యత్వం కలదని శ్రీ భూపేష్ అన్నాడు.

ఆ సంస్థ సంవత్సరానికి చేయవలసిందిగా శ్రీ మెహతాకు హోం మంత్రి సలహా నివ్వగలరా? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

అందరి గౌరవానికి పాత్రుడైన పండిట్ పంత్‌జీ వంటి వ్యక్తి పేరును ఈ వ్యవహారంలోకి లాగడంవల్ల, ఈ దేశానికి నష్టమైన పడదపడేలేదని ప్రసంగ ప్రజలు అభిప్రాయపడవచ్చునని శ్రీ దాసన్ అన్నారు.

శ్రీ అశోక్ మెహతాపై శ్రీ గుప్తా చేసిన ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ ఆ సాంస్కృతిక సంస్థతో శ్రీ మెహతాకు సంబంధం కలదన్న విషయం అసలు తెలియదని ఆయన అన్నారు. ఆ సంస్థ అమెరికా గూఢచారి సంస్థ నుంచి సహాయం స్వీకరిస్తున్నట్టు ఆయనకు తెలిసి వుటిలో ఆయన దానితో సంబంధాలు తెగతెంపులు చేసుకొనగలరని శ్రీ దాసన్ చెప్పారు.

కేరళలో ఉత్పన్నమైన కార్మిక సమస్యలను పరిశీలించడానికి త్రైపాక్షిక సమావేశం డిసెంబరు 15వ తేదీన ప్రారంభం కానున్నట్టు కేంద్రం వార్త.

అధికార భాషల సవరణ బిల్లు

లోకసభలో శ్రీమతి కృపలానీ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—అధికార భాషల సవరణ బిల్లుపై నేడు లోకసభలో శ్రీమతి సుచేత కృపలాని విన్నటి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ హిందీని దేశంలో వ్యాపింప చేయడానికి హిందీ అభిమానులు బలవంతపు పద్ధతులను దిగరాదని కోరారు.

ప్రజలు ఉపయోగించే సామాన్య పదజాలంతో హిందీని సమగ్ర భాషగా పరిష్కరం చేయాలని ఆమె కోరారు. అన్ని ప్రాంతీయ భాషల నుంచి హిందీలోకి పదాలను స్వీకరించి ప్రజల భాషగా దానిని రూపొందించాలని ఆమె అన్నారు.

ఈ బిల్లు ఇంగ్లీషు స్థానంలో హిందీని సంపర్కభాషగా చేయడానికై ఎట్టి కాలపరిమితిని చేయడంలేదని, కాలనిర్ణయాన్ని చేస్తే దక్షిణాది మిత్రులు ఇష్టపడరని శ్రీమతి కృపలానీ అన్నారు.

కాలనిర్ణయాన్ని చేయకపోవడం హిందీయేతర ప్రాంతాలవారు హిందీలో ప్రావీణ్యాన్ని సంపాదించడానికి ఆయన పక్షంలో తమకు అభ్యంతరం లేదని, ఒక వేళ ఇంగ్లీషును శాశ్వతంగా కొనసాగించడానికి అయిన పక్షంలో తాను వ్యతిరేకిస్తానని శ్రీమతి కృపలానీ పేర్కొన్నారు.

హిందీని పదారం చేయడానికై ప్రతి సంవత్సరానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్ణయించాలని, పాటించుతున్న అభివృద్ధిని సమీక్షించుకోవాలని శ్రీమతి కృపలానీ కోరారు.

హిందీయేతర ప్రాంతాలవారు సమ్మతించేవరకు సంధాన భాషగా హిందీని ప్రవేశపెట్టడం జరగరాదనే విషయాన్ని శ్రీమతి కృపలానీ వ్యతిరేకించారు. హిందీయేతర ప్రజలు హిందీని నిర్బంధంగా వ్యతిరేకించుతున్నారే, హిందీ మాట్లాడేవారు ఇంగ్లీషు కొనసాగింపును వ్యతిరేకిస్తున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని గమనించాలని ఆమె కోరారు.

శ్రీ బలదేవ్ సింగ్

పంజాబ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక

చండీగఢ్, డిసెంబర్ 8 — పంజాబ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా శ్రీ బలదేవ్ సింగ్ (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ఇంతవరకు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న డాక్టర్ జగజీత్ సింగ్ ఆ పదవికి రాజీనామా ఇచ్చి గల్ మంత్రివర్గంలో చేరారు. శ్రీ బలదేవ్ సింగ్ పేరును జ్ఞాన్ సింగ్ రారేవాలా ప్రతిపాదించారు. శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ ఆయనను బలపరచారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ గుర్నామ్‌సింగ్‌కూడా శ్రీ బలదేవ్‌సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. పోటీ వెళ్ళడానికి అనుమతించడం జరుగుతుందని ఆయన అన్నారు.

అబ్దుల్లాకు స్వేచ్ఛ

(1 వ పేజీ తరువాయి)

దవి శ్రీ దాదన్ డాక్టర్ జడ్. ఎ. అహ్మద్ చేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

షేక్ అబ్దుల్లా పట్ల ప్రభుత్వానికి రాజకీయ విద్వేషం వున్నదని, నిర్దిష్టమైన కారణాలు లేకుండా గత ఏడాదిగా సంవత్సరాలనుంచి ఆయనను నిర్బంధించి వుంచేదని, హత్యా నేరం చేసిన వ్యక్తినైనా గరిష్ట ప్రమాణంలో ఏడాది దాటగు సంవత్సరాలు జైలులో వుంచుకొనవని శ్రీ భూపేష్ గుప్తా ఆరోపించారు. షేక్ అబ్దుల్లా సమీపబంధువు కొయిరా అన్ని పార్టీలకు చెందిన 250 మంది పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని, వ్యక్తిగత ఈ సభ్యులకు దేశభద్రతకు సమాయం లేదా? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

షేక్ అబ్దుల్లాపై ప్రభుత్వానికి ఎట్టి విద్వేషం లేదని, ఆయనను పూర్తి పౌరుడ్యంతో చూస్తున్నామని శ్రీ దాసన్ సమాధానమిచ్చారు.

షేక్ అబ్దుల్లాపై విధించిన నిర్బంధాలు సడలించే విషయమై ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకొన్నప్పుడు ఎం. పి. ల అభ్యర్థనను దృష్టిలో తీసుకొనడం జరిగిందని శ్రీ దాదన్ సూచించారు.

షేక్ అబ్దుల్లా నిర్బంధంలో వుండడం వల్ల కాశ్మీరు రాజకీయ జీవితంలో పెద్దశూన్యత ఏర్పడిందని శ్రీ ఎ. ఎం. తాహిర్ అన్నారు. భారత మతాతీత విధానాన్ని షేక్ అబ్దుల్లా బలపరుస్తున్నారని, పాకిస్తాన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లాను ఎందుకు విడుదల చేయరాదని కారణం ప్రశ్నించారు.

షేక్ అబ్దుల్లాపై ఎన్ని కేసులను న్యాయస్థానాలు కొట్టివేశాయి. ఎన్ని కేసులను ప్రభుత్వం ఉపసంహరించినదని శ్రీ ఎన్. ఎస్. ఖండారి ప్రశ్నించారు.

మీర్జా అఫ్జల్ బేగ్‌పై నిర్బంధాల రద్దు

శ్రీనగర్, డిసెంబర్ 8— ప్లెబిసైట్ ఫ్రంట్ సంస్థాపకుడు, అధ్యక్షుడు అయిన మీర్జా అఫ్జల్ బేగ్ రాకపోకలపై నిర్బంధాలన్నింటిని నేడు తొలగించారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

ఇప్పటివరకు మీర్జా అఫ్జల్ బేగ్ అనంత్‌నాగ్ పట్టణం హద్దులు దాటరాదని నిర్బంధాలు వున్నవి. ఇప్పుడు వాటిని రద్దుచేసి, రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్ళడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.



ఢిల్లీలో భారతీయ, లావోస్ ప్రతినిధి వర్గాల మధ్య చర్చలు జరిగాయి. భారతీయ ప్రతినిధి వర్గానికి ప్రధాని ఇందిర, లావోస్ ప్రతినిధి వర్గానికి వారి రాజు సవంగ్ వత్తన నాయకత్వం వహించారు

పరిశ్రమల స్థాపనకు విదేశాలతో రాష్ట్రాల చర్చలు

లోకసభలో ఉప ప్రధాని శ్రీ దేశాయ్ సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

తమ రాష్ట్రాలలో పరిశ్రమలను నెలకొల్పుకొనడంపై కేంద్ర ప్రభుత్వం అనుమతికి లోబడి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులుకాని, మంత్రులుకాని విదేశాలతో సంప్రతింపులు జరపడంలో తప్పులేదని ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయి నేడు లోకసభలో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం అనుమతితో ప్రయివేటు పారిశ్రమిక, విదేశాలలో ప్రయివేటు సంస్థలతో చర్చలు జరుపుకుంటగా, రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశ సంస్థలతో ఎందుకు చర్చలు జరపరాదో తనకు బోధపడడంలేదని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వాలు, విదేశ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరపడం, భారత రాజ్యాంగ ఫెడరల్ వ్యవస్థకు అనుగుణమేనా అని శ్రీ పి. వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు ఉప ప్రధాని పై విధంగా సమాధానం చెప్పారు. విదేశ ప్రభుత్వాలతో కేంద్రం మాత్రమే చర్చలు జరపాలని శ్రీ వెంకటసుబ్బయ్య వాదించారు.

కేంద్రం ఏర్పరచిన పరతులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకొంటే, దాన్ని కేంద్రం మన్నించగలదని అనిరుద్ధ ప్రశ్నలకు ఉప ప్రధాని బదులు చెప్పారు.

కేంద్రం ఆమోదించిన పరతులపై చర్చలకు మాత్రమే రాష్ట్ర మంత్రులు పోవడానికి అనుమతించడం జరుగుతుందని ఆయన అన్నారు.

తాను పరతులను సమకూర్చుకొనగలిగి, విదేశాలలో పరిశ్రమలు నెలకొల్పుకొనగలిగి, పరిశ్రమ, మధ్యరకం పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టడానికి స్వేచ్ఛగలదని శ్రీ డి. పి. కొఠారి ప్రశ్నకు శ్రీ దేశాయి సమాధానం చెప్పారు.

13 రాష్ట్రాల బడ్జెట్లలో లోటు ఉండగలదట

లోకసభలో మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లకు సంబంధించి అందుతున్న తాజా వివరాలనుబట్టి 13 రాష్ట్రాల బడ్జెట్లలో లోటు ఉండగలదని ఉప ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ లిఖిత పూర్వకంగా చెప్పారు.

శ్రీ నటరాజసింగ్ చౌదరి ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుతం లోటు వివరాలను గురించి చెప్పడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

కొత్త అందనాల ప్రకారం 1960-67 కు సంబంధించి 11 రాష్ట్రాల బడ్జెట్లలో 81.23 కోట్ల లోటు ఏర్పడినట్టు అయిన చెప్పారు. ఏడు రాష్ట్రాలు చేసిన పిలర్ (డాక్టరును తిరిగి చెల్లించడానికి కేంద్రం వాటికి అందజేసిన 108 కోట్ల తాత్కాలిక ఋణం కూడా ఈ అందనాలలో కి వచ్చింది.

రాష్ట్రాలు తమ వనరులను మించి వ్యయాన్ని చేసినందువల్ల ఈ లోటు ఏర్పడినట్టు ఆయన చెప్పారు.

లోకసభలో స్పీకర్ మందలింపు

సంయుక్త సోషలిస్టు సభ్యుడు యాదవ్‌కు హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— నేడు లోకసభలో సహకార ఎం. పి. వి సంయుక్త సోషలిస్టు సభ్యుడు శ్రీ రామసేవక్ యాదవ్ అసభ్యంగా ప్రవర్తించినందున స్పీకరు శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

శ్రీమతి సుశీలా రోహాట్గి (కాంగ్రెస్) ఇంగ్లీషులో ప్రశ్న వేయగా శ్రీ యాదవ్ "సగ్గు బెటకి" అని మ్రోగించారు.

స్పీకర్ వెంటనే ఆ సభ్యుని మందలించి అవమానకరమైన విధంగా మాట్లాడరాదని హెచ్చరించారు.

పార్లమెంటు సభ్యులే ఒక భాష మాట్లాడే చాంపట్లు అవమానంగా ప్రవర్తించి నప్పుడు ఇయర్ ప్రజలు సభ్యంగా ప్రవర్తించు తారని ఎలా ఆశించవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అడిగారు.

హిందీ ప్రాంతాలవారు తమ మాతృభాషలోనే మాట్లాడాలని శ్రీ యాదవ్ సమాధాని మివ్వడంతో ఎలుగుపు సభ్యులు అయ్యవరు వ్యతిరేకంగా అసహనంగా వాగ్వివాదానికి దిగారు.

స్పీకర్ ఏ సభ్యుడైనా తనకు ఇష్టమొచ్చిన భాషను మాట్లాడవచ్చునని, సభ్యుల వాదనను తాను అంగీకరించలేకపోయారు.

ఏ సభ్యుడైనా ఇంగ్లీషులో ప్రశ్నిస్తే అధికారులు సమాధానం ఇవ్వకపోతుందని రాజీవ ప్రధాని తెలిపారు. ఇది పార్లమెంటు పాంప్రదాయమని చూపించారు.

బెంగాలీలో అంగ్రేజి భాషలో పరిపాలన ప్రజలకు అర్థమయ్యేలా సమర్పిస్తాం, వారి శ్రామిక పరిస్థితిని అధ్యయనం చేయడం తమ లక్షణ తప్పనిసరులని సంయుక్త బెంగాలీ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ తెలిపినట్టు తరచిత్తా వార్త.

"పేరుకు పూజనీయ; పని మాత్రం పారిశుద్ధ్యం"

హిందీ భాషా ప్రతిపత్తిపై సుచేతా కృపలానీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 7— హిందీకి సంక్రమించబోయేనున్న ప్రతిపత్తిని నేడు లోకసభలో శ్రీమతి సుచేత కృపలానీ భారతీయుత్రీలోలోపాల్సిన విషయాలో అమె "దేవి" అని, కాని లేమెను అన్నగించేది పారిశుద్ధ్య కార్యక్రమమని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిణి అన్నారు.

అధికారభాషా (సవరణ) బిల్లుపై నేడు లోకసభలో జరిగిన చర్చలో పాల్గొంటూ, ఈ బిల్లుకనుక ప్రస్తుత మున్ను రూపంలో ఆమోదించబడితే హిందీ పేరుకు మాత్రమే అధికార భాషగా వుండుందని, ఆచరణలో మాత్రం ఒట్టిదేనని అమె అన్నారు.

పేరులో భారతవారి పూజనీయ అని కాని ఆమెకు మనం అప్పగించేది పారిశుద్ధ్య కార్యక్రమమని, అదే గతి హిందీకి కూడా సంభవించుతుందని అమె అన్నారు.

బందరులో తుపాను వాతావరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, డిసెంబరు 8— ఈ ప్రాంతంలో తుపాను వాతావరణం ఏర్పడుతున్నది. నేటి ఉదయం నుంచి వేగంగా వీయడంగా కమ్ముకొంటున్నాయి. చీకట్లు అవరిస్తున్నాయి. పరిగాలలు తిష్ఠంగా విస్తున్నాయి. మధ్యాహ్నం నుంచి వర్షం కూడా ప్రారంభమైనది.

ఇది ఇలా వుండగా, సముద్రం పోటు క్షణ క్షణానికి హెచ్చుతున్నది.

గాలి పీడనకి కి రెండు నుంచి ఎనిమిదికి పెరిగింది.

పెనుగాలులతో భారీ వర్షాలు తరిపే సూచన లున్నాయని భావిస్తున్నారు.

చైనాలో సాయుధ సంఘర్షణలు

తైపే, డిసెంబరు 8—మావో అనుకూలురు అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారని చెప్పబడే ప్రాంతాలలో తిరిగి సాయుధ సంఘర్షణలు చెలరేగినట్టు కొమింగ్‌టాంగ్ చైనా గూఢచారి శాఖకు అందిన సమాచారం ద్వారా వెల్లడయింది.

ఎ. బి. రాజు వివరణ

(1వ పేజీ తరువాయి)

దుర్గిక ప్రాంతాలలో ముఖ్యమంత్రి కూడా పర్యటిస్తున్నారని, 13వలేదీన మంత్రి వర్గం సమావేశంలో ఈ సమస్యపై కీలక చర్చ జరిగి, సహాయక చర్యలను గురించి నిర్ణయం గైకొనబడుతున్నట్టు ఆయన వివరించారు.

హైదరాబాద్ మార్కెట్టులో ఆ ప్రాంతానికి చెందిన కొందరు ఆరోపించినట్టు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముతున్నారనే విషయాన్ని శ్రీ రాజు తిరస్కరించారు.

ఇంకా అరవై మూటరకం ధాన్యాలకి మార్కెట్టులో తక్కువ ధర వున్నట్టు ఆయన చెప్పారు.

చక్కెరపై పాక్షికంగా కంట్రోలు రద్దు సమస్య

మార్కెట్టులో చక్కెరపై పాక్షికంగా కంట్రోలు రద్దుచేసి పెట్టిన చిక్కులను రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ పరిశీలిస్తున్నట్టు శ్రీ వి. బి. రాజు విలేకరులకు తెలియజేశారు.

దోసు పదార్థాలకు సరాసరి ఫ్యాక్టరీ నుంచి చక్కెర కొనుగోలుకు ఒక అంగీకారమైన ధర నిర్ణయించే విషయమై సివిల్ సప్లయిస్ శాఖ పరిశీలన జరుపుతున్నట్టు ఆయన చెప్పారు.

"బొగ్గుపరిశ్రమ జాతీయకరణ వాంఛనీయం కాదు"

—లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 7—

బొగ్గు పరిశ్రమను జాతీయం చేయడం ప్రస్తుతం అభిలషణీయం కాదని, అది దేశానికి ఏ విధంగాను తోడ్పడబోదని కేంద్ర ఉక్కు-గనుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు లోకసభలో చెప్పారు.

బొగ్గుపై కంట్రోలు తొలగించడంపై జరిగిన చర్చ సందర్భంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు మంత్రి సమాధానమిస్తూ కంట్రోలును తొలగించడం అరిక వ్యవస్థకు హానికరమని ప్రభుత్వం భావించిన పక్షంలో తిరిగి కంట్రోల్ విధించే విషయాన్ని గురించి పరిశీలించగలదని శ్రీ సేఠీ అన్నారు.

కంట్రోలు తొలగింపుపై సభ్యుల సమస్యలకు మంత్రి సమాధానమిస్తూ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ మార్గం లేకపోయినందువల్ల అన్నారు. ఈ పథకం ఎలా పనిచేస్తున్నదో కొంతకాలం పరిశీలించవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఎన్ని లోపాలు వున్నప్పటికీ జాతీయ బొగ్గు పరిశ్రమ అభివృద్ధి సంస్థ బాగానే పని చేస్తున్నదని ఆయన అన్నారు.

పొండిచేరిలో మాంద్యం ఏర్పడడం, డీసెంబర్ రైతులను ప్రజలే పెడదలచిన్నట్లు బొగ్గు వినియోగం కొంతవరకు తగ్గనవలసి వచ్చిందని అన్నారు. బొగ్గు పనివారల వేతనాలు పెరగడం పరిశ్రమకు పెద్ద భారమైనదని ఆయన చెప్పారు.

ఈ చెన్నాల పేరుగుపరులను పరిశ్రమ పట్టుకొనడానికి బొగ్గుపై కంట్రోల్ తొలగించవలసివచ్చినదని వివరించారు.

అధికారభాషా (సవరణ) బిల్లుపై నేడు లోకసభలో జరిగిన చర్చలో పాల్గొంటూ, ఈ బిల్లుకనుక ప్రస్తుత మున్ను రూపంలో ఆమోదించబడితే హిందీ పేరుకు మాత్రమే అధికార భాషగా వుండుందని, ఆచరణలో మాత్రం ఒట్టిదేనని అమె అన్నారు.

పేరులో భారతవారి పూజనీయ అని కాని ఆమెకు మనం అప్పగించేది పారిశుద్ధ్య కార్యక్రమమని, అదే గతి హిందీకి కూడా సంభవించుతుందని అమె అన్నారు.

రాజ్యాంగం హిందీ రూపాంతరం ప్రామాణికమైనదా?

లోకసభలో చర్చలో ప్రామాణికమేనని డిప్యూటీ స్పీకర్ ఖాడిల్‌కర్ రూలింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—రాజ్యాంగానికి హిందీలో చేసిన అనువాదం ప్రామాణికమైనదేనని లోకసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎల్. కె. ఖాడిల్‌కర్ నేడు రూలింగ్ ఇచ్చారు.

అధికార భాషకు సంబంధించిన సూత్రానికి జరిగిన అనువాదానికి సంబంధించి ఎదురవుతున్న సమస్యలు రాజ్యాంగం హిందీ అనువాదం ప్రామాణికతపై సందేహం వెలిబుచ్చారు.

"హిందీ అధికార భాషగా వుంటుందో అనేది అడిగితే, దానిని ఉల్లంఘించడం జరగకూడదని ఏ. ఎస్. ఎం. సత్యుడు శ్రీ నాథ్‌పాయ్ అన్నారు. హిందీఅనువాదం "న్యాయంగా ఉంటుం" అని, ఉండాలని ఆయన అన్నారు.

శ్రీ నాథ్‌పాయ్ వాదనను పలువురు సభ్యులు సమర్థించారు. హిందీ కల్పితం వరకు ఉంటుందని శ్రీ శివనారాయణ (కాంగ్రెస్) అన్నారు.

శ్రీ జె. పి. కృపలానీ మాట్లాడుతూ, "మేము రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు దానికి ప్రామాణికమైన హిందీ రూపాంతరం ఉండాలని అన్నాము. దాని ప్రకారం అది హిందీలో అనువదించబడింది. అది ప్రామాణికమైనది కాదని చెప్పడం ఎంత మాత్రం సరికాదు" అని అన్నారు.

శ్రీ సేఠ్ గోవిందదాస్: అప్పుడు నేను కూడా రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యుడిగా వున్నాను. రాజ్యాంగపు హిందీ రూపాంతరం సర్వాంగీణమైనది, ప్రామాణికమైనది.

శ్రీ దాదన్: రాజ్యాంగ నిర్మాణ సభ తీర్మానాన్ని అనుసరించి రాజ్యాంగాన్ని హిందీలోకి అనువదించడం జరిగింది. అది ప్రామాణికమైనదని నేను భావించుతాను.

డిప్యూటీ స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తరువాత మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హరేకృష్ణ మహతాబ్ లేచి రాజ్యాంగం ప్రామాణిక పాఠాన్ని ఇంగ్లీషులో రూపొందించారని అన్నారు. డిప్యూటీ స్పీకర్ రాజ్యాంగాన్ని హిందీలో అనువదించారని అన్నారని, అందుచేత ప్రామాణికమైన రాజ్యాంగపాఠం ఇంగ్లీషులోకూడా ఇంగ్లీషుపాఠాన్నే ప్రామాణికంగా గుర్తిస్తామని అన్నారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ పదవి

ఇండియా అభ్యర్థి ఓటమిపై లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 7— ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ పదవికి పోటీచేసిన ఇండియా అభ్యర్థి ఓటమి నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

ఈ విషయంలో ఇండియా తమకు సమన్యాయం చేసినట్టు సంబంధిత ప్రభుత్వం ఎటి ఆరోపణలు చేయలేదని డాక్టర్ ఫెర్నాండెజ్ ప్రశ్నకు ఆరోగ్య శాఖ డిప్టీ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ సమాధానం చెప్పారు.

ఆరోగ్య శాఖ మాజీ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి వుండలేనని సంబంధిత ప్రతినిధికి మంత్రి చెప్పారా? అని శ్రీ ఫెర్నాండెజ్ ప్రశ్నించారు.

ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ కు ప్రాంతీయ డైరెక్టరు పదవికి అభ్యర్థిని ఇండియా ప్రతిపాదించనున్నట్టు తమిళనాడు కొంతమంది ఆసియన్ ప్రతినిధులకు తాను తెలియజేశానని డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు.

ప్రెస్ కౌన్సిల్ పనిచేస్తున్న తీరు

వారంలోపుగా ప్రకటన చేయాలని మంత్రి శ్రీ వి. వి. గిరి ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 7—ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుడినుంచి పూర్తిసమాచారం సేకరించి, అది ఎలా చేస్తున్న తీరుపై వారంలోపులో పుస్తక ప్రకటనచేయాలని కేంద్ర రేడియో, సమాచార మంత్రి శ్రీ కె. కె. షా, రాజ్యసభ చైర్మన్ శ్రీ వి. వి. గిరి ఆదేశించారు.

ప్రెస్ కౌన్సిల్ ఎలా పనిచేస్తున్న తీరుపై దర్యాప్తు జరపాలని శ్రీ గంగా శరణ్ సిన్హా చేసిన సూచనపై శ్రీ గిరి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

పార్లమెంటు ఆమోదించిన చట్టానికి అనుగుణంగా ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి శ్రీ గంగాశరణ సిన్హా పేర్కొన్నట్టు అభిప్రాయాలపై మంత్రి ఒక ప్ర

ఆంధ్రా యూనివర్శిటీ
ప్రకటన

1968 మార్చి - ఏప్రిల్‌లో జరగబోవు ఈ దిగువ పరీక్షలు వాటికెదురుగా పదహరించిన ఆయా తేదీల నుంచి ప్రారంభమవుతాయి. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు పరీక్షకు అయిడెంటిఫికేషన్ సర్టిఫికెట్లను పొంది వారు ఎన్నుకొనిన సెంటరుకు మూడు రోజులు ముందుగా వెళ్ళి, సంబంధించిన సెంటరు చీఫ్ సూపరింటెండెంటు నుంచి వ్యక్తిగతంగా హాల్ టికెట్లను పొందవచ్చును.

మెట్రిక్యులేషన్, ఫీ, యూనివర్శిటీ, బి. ఎ., బి. ఎస్‌సి; బి.కామ్. (ఎస్. ఆర్), బి. ఎ., బి. ఎస్‌సి. బి.కామ్. (ఆర్ ఆర్.) మొదటి సంవత్సరాంతాన	20.3.1968
బి. ఎ., బి. ఎస్‌సి., బి.కామ్ (ఆర్. ఆర్.) మూడవ సంవత్సరాంతాన	25.3.1968
బి. ఎ., బి. ఎస్‌సి., బి.కామ్. (ఆర్. ఆర్) రెండవ సంవత్సరాంతాన	మొదటి సంవత్సరం ఎరిక్షిల తరువాత జరుగుతాయి.
ఓరియంటల్ టైటిల్స్	1.4.1968

గమనిక: పై టర్ వద్ద పరిమితిలో లభ్యమయ్యే వసతిని దృష్టిలో ఉంచుకొని, అభ్యర్థికి ముందుగా ఇ డిమేషన్ ఇచ్చి అభ్యర్థి పెట్టిన లేనుకొనిన సెంటరుగాక మిగిలిన ఏ సెంటరునయినా దూపే అధికారం యూనివర్శిటీకున్నదని మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల దృష్టికి తెవడమైనది.

ఉత్తర్వుపై
(సం) ఎస్. అప్పారావు,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.
24.11.1967.

భీమవరం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, మదనపల్లి, కడిరి, కర్నూలు, అనంతపురం, వెల్లూరు, మద్రాసులకు విలువు

మీజబ్బులన్నింటికి కవిరాజ్ పండిట్
దుర్గాదత్త
శర్మ
వైద్య వాదస్పతిని సంప్రదించండి.

భీమవరం: 9 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 8.00 గం॥ వరకు), కింగర్ కేఫ్ బాబాజీ ఆఫీసు రోడ్డు. ఫోన్: 118
విజయవాడ: 10 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి మ॥ 1.00 గం॥ వరకు మరియు సా॥ 4.00 నుంచి 7.00 గం॥ వరకు), పెర్కం హోటల్, మునుపటి విర్లింగు. గాంధీనగర్, ఫోన్: 289.
గుంటూరు: 11 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు) ఉదిపి కృష్ణబిలాస్, లేడీస్ రోడ్డు, ఫోన్: 181.
ఒంగోలు: 12 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), హోటల్ అభిలాష, జి. టి. రోడ్డు, ఫోన్ 171
నెల్లూరు: 13 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), కోమల లాడ్జి, కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎదుట, ఫోన్: 876.
తిరుపతి: 14 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు) బాలజీలాడ్జి ఫోన్: 4
మదనపల్లి: 15 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు). ఆశోకా హోటల్.
కడిరి: 16 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు) జైరామ్ విలాస్, పోస్టు ఆఫీసు రోడ్డు.
కర్నూలు: 17 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), వుడ్ లాండ్స్ హోటల్, ఫోన్: 220.
అనంతపురం: 18 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), రాయల్ రిజైనింగు రూమ్స్, బస్టు విర్లింగు, బళ్ళారి రోడ్డు.
వెల్లూరు: 19 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), వ్యాలపలాడ్జి, నెం. 5 కె. వి. ఎస్, చట్టవిధి, ఫోన్: 172.
మద్రాసు: 20, 21 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి మ॥ 1.00 గం॥ వరకు మరియు సా॥ 4.00 నుంచి 7.00 గం॥ వరకు), వుడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఇలియట్ రోడ్డు మైలాపూర్, ఫోన్: 83111.

వీరు క్షణం కూడా ఆలస్యముకాకుండుటకు విమానంలో ప్రయాణం చేయుదురు, పై కార్యక్రమం గుర్తుంచుకొని వారిగొప్ప వైద్యులతో పొందండి.

గుండె జబ్బులు • భగందరము • కీళ్ళ నొప్పులు • నరముల దౌర్బల్యము • మూర్ఛ • ఉబ్బసము • జీరాకు వ్యాధులు • అతి మూత్రము • మూలవ్యాధులు • విపరీత్రములు • శ్వేతకుష్ఠు నంజువ్యాధులకు ఇతర రకములైన అనేక నివారణలకు:

KALPA PHARMACY,
NAVRATNA CHOWK,
JULLUNDUR CITY.
KP-NP 121

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి శాసనం

ముఖ్యాంశాలను రూపొందించినట్టు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి ప్రభుత్వం రూపొందించుతున్న శాసనం ప్రధానాంశాలను నిర్ణయించడం జరిగిందని తెలుస్తున్నది.

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి సంబంధించిన ఎత్తుకానికి సంబంధించి ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ పార్లమెంటులో త్వరలో ఒక ప్రకటన చేస్తారని, పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఆయన ఈ బిల్లును ప్రతిపాదించుతారని తెలుస్తున్నది.

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి చేయనున్న శాసనంలోని ప్రధానాంశాలు. డైరెక్టర్ బోర్డు పునర్నిర్మాణానికి అవకాశాన్ని కల్పించడం. ఇతర బ్యాంకులు ఇతర బ్యాంకులు అప్పులిచ్చేటపై అధికారాలను హెచ్చించడం. ఈ విషయంలో క్రమంగానే జాతీయ పరపతి సమితిని ఏర్పరచడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

విదేశీ వాణిజ్యానికై కొత్తగా ఒప్పందాలు చేసుకొనడానికి అనుసరించదలచిన విధానాన్ని కేంద్రప్రభుత్వం సమీక్షించినట్లు తెలుస్తున్నది. పరిశ్రమల మంత్రిత్వశాఖ ఈ సంబంధంగా ఒక స్కీమును సిద్ధం చేసింది. ఆ స్కీముకు ముదలియార్ కమిటీ ప్రాథమికంగా ఆమోదం తెలిపారు. దాని వివరాలు త్వరలో వెల్లడిస్తారు. విదేశీ వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందాలను చేసుకొనవలసి ఉంటుంది.

దేశ సమైక్యం అవశ్యకత

ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— కొన్ని ప్రాంతాలలో భాషా ఆందోళనలు సాగుతున్న దృష్ట్యా దేశంలో సమైక్య సాధన ప్రాముఖ్యం ఎంతైనా కలదని ప్రధాని ఇందిరా గాంధి పేర్కొనింది.

వెంటనే హిందీని నేర్చుకొనవలసిందిగా ఎవరినైనా ఒత్తిడి చేసే అవసరం లేదని, అది ఆవరణ సాధ్యంకూడా కాదని ఆమె అన్నారు.

ఇండియా కంఠకు ఒక అనుసంధాన భాష అవసరమని, హిందీయే అందుకు అనువైనదని ఆమె చెప్పారు.

ఢిల్లీ కాంగ్రెసు పక్షాలు, ముగిసిన కౌన్సిలర్స్ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని పై విధంగా పేర్కొన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలకు ఇంగ్లీషు అవసరమని ఆమె అన్నారు.

అధికార భాషా (సవరణ) బిల్లులో స్వర్గీయ ప్రధాని నెహ్రూ హిందీయేతర ప్రాంతాల ప్రజలకిచ్చిన హామీని చేర్చడం జరిగిందని ఆమె అన్నారు.

పశ్చిమ బెంగాల్‌కు ఆహార ధాన్యాలు

కేంద్రం వైఖరిపై ముఖ్యమంత్రి సమర్థన

కలకత్తా, డిసెంబర్ 8— పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం మారిన తర్వాత కేంద్రం ఆహారధాన్యాల సరఫరాను పెంచినట్లు భావించడం తప్పని పొరపాటు అని ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నే దిక్కుడిచెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ఆహారధాన్యాల విషయంలో మమూలు నెలసరి బాకీకుమించి కేంద్రం అదనంగా సరఫరాచేయలేదని ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం బర్తరఫ్ అయిన తర్వాత దాని పట్ల "ఆప్యాయత" చూపుతున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఇటీవల చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ ఘోష్ పైవిధంగా అన్నారు.

పశ్చిమ బెంగాల్ ఆహారధాన్యాల అవసరాలను తీర్చడానికి కేంద్రం కొయంబత్తూరు కృషి చేయుగలదన్న అభిప్రాయం తాను శ్రీ జగజీవన్‌రామ్‌తో జరిపిన చర్చలలో వ్యక్తమైనదని డాక్టర్ ఘోష్ అన్నారు.

కలకత్తాలో సహా పశ్చిమ బెంగాల్‌లో ఆహారధాన్యాల తలసరి కోటాను 1750 గ్రాముల నుంచి 2250 గ్రాములకు పెంచాలని తాను కర్ణించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

మదురైలో ప్రాచీనమైన టెక్స్‌టైల్ మిల్లు మూసివేత

మదురై, డిసెంబర్ 8— ఇక్కడ రాజా మిల్స్ అను వస్త్రాల ఫ్యాక్టరీ జనవరి 13వ తేదీ నుంచి ఆర్థిక సంబంధమైన ఇబ్బందుల కారణంగా మూసివేయబడుతున్నది.

ఇది జిల్లాలోని టెక్స్‌టైల్ మిల్లులలో తొల్లా ప్రాచీనమైనది. దీనిలో 12 వేల కుటుంబాలు వున్నాయి.

మిల్లును మూసివేస్తున్నట్టుగా తెల్పుతూ 850 మంది కార్మికులకు నోటీసులు ఎంపారు.

ప్రధాని గాంధికి అజయ్‌ముఖర్జీ లేఖ

ఫ్రంట్ కోర్కెలను ఆమోదించకపోతే శాంతియుత ప్రతిఘటన తప్పదట

కలకత్తా, డిసెంబర్ 8— యునైటెడ్ ఫ్రంట్ ప్రతిపాదించిన బంద్‌మూత కార్యక్రమాన్ని ఆపటం జరపకపోతే 18వ తేదీ నుంచి నియంత్రిత స్థాయిలో ప్రశాంతంగా నిరసన ప్రదర్శనలు జరుగగలవని బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ ప్రధాని శ్రీమతి గాంధికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ప్రధానికి పంపిన లేఖ ప్రతిని నిన్నరాత్రి యునైటెడ్ ఫ్రంట్ పత్రికలకు విడుదల చేసింది.

శ్రీ ముఖర్జీ తన లేఖలో ఈ క్రింది విషయాలు తెలియజేశారు.

"పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ మూడవ తేదీన చేసిన తీర్మానాన్ని మీకు పంపడానికి నాకు అధికారం ఇవ్వబడింది. డిసెంబర్ 17వ తేదీకి ఈ క్రింది కోర్కెలను తీర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

1. ఘోష్ మంత్రివర్గాన్ని తొలగించడం.
2. పశ్చిమ బెంగాల్ గవర్నరును తొలగించడం.
3. ముఖర్జీ మంత్రివర్గాన్ని పునరుద్ధరించడం.
4. ముఖర్జీ మంత్రివర్గాన్ని రద్దు చేసిన దగ్గరనుంచి విధించబడిన నిర్బంధాలను తొలగించడం.
5. ముఖర్జీ మంత్రివర్గాన్ని రాజ్యాంగ విరుద్ధంగా రద్దు చేయడానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళన సందర్భంలో అరెస్టు చేయబడిన వారిని విడుదల చేయడం.

రూపాయి విలువ తగ్గింపుకై ఒత్తిడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— రూపాయి విలువ తగ్గించాలని కొన్ని విదేశీ ప్రభుత్వాలు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయన్న వార్త వాస్తవమేనని నిన్న రాజ్యసభలో ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి తెలిపారు.

ఢిల్లీలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంలో ఆయనకు స్వాగతి మిస్తున్న ప్రధాని ఇందిర, ఉపప్రధాని మురార్జీ దేశాయ్‌ని, ఉపరాష్ట్రపతి శ్రీ గిరిని చిత్రంలో చూడవచ్చు

"పన్నుల తగ్గింపుకు అవకాశం లేదు"

-శ్రీ మురార్జీదేశాయ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

పన్నుల తగ్గింపు అవకాశాలులేవని నేడు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

ఎరువుల పథకానికి పరపతి సౌకర్యాల కల్పన, ఎరువుల ఎగుమతికి" సంబంధించిన మూడురోజుల గోష్ఠిని ప్రారంభిస్తూ ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ప్రభుత్వం పెట్టుబడులను పెట్టడానికై విధులు కావాలని, ఆ నిమిత్తమై పొదుపు అవసరమని, పన్నులను ఏ మాత్రం తగ్గించినా ఆర్థిక వనరులు దెబ్బతిని పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు. భారత ఎరువుల సంఘం చైర్మన్ శ్రీ ఎం. కె. కె. నాయర్ వెలువరించిన కోర్కెను ప్రస్తావిస్తూ పైవిధంగా తెలిపారు.

శ్రీ ఎం. కె. కె. నాయర్ ఎరువుల తయారీ యంత్రసామగ్రిపై దిగుమతి పన్నును, రసాయనిక ఎరువులపై వేసే కొన్ని పన్నులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అన్ని పరిశ్రమలు పన్నుల మినహాయింపునుకోరుతున్నాయని, ఈ రోజులో ఇదొక అలవాటుగా మారిందని శ్రీ దేశాయ్ అన్నారు. ధరలను తగ్గించడానికి పన్నులు తగ్గించడం సరిష్కారమార్గం కాదని, ధరలు అధికంగా వున్నాయంటే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే విషయంలో పరిశ్రమలు జాగ్రత్త పడడం లేదని వ్యక్తమవుతున్నదని, సమర్థంగా పనిని చేయించి, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొని, వృథా వ్యయాన్ని తగ్గించాలని, కేవలం పన్నుల తగ్గింపును కోరరాదని శ్రీ దేశాయ్ సలహా ఇచ్చారు.

యు. పి. ముఖ్యమంత్రి రాజీనామా ఉద్దేశం

విరమింపచేయడానికి సంయుక్త విధాయక దళ్ నాయకుల ప్రయత్నాలు

లక్నో, డిసెంబర్ 8—

సంయుక్త విధాయక్ దళ్ నాయకత్వానికి యు. పి. ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయదలచినటు ప్రకటన చేయడంతో దళ్‌లోని అన్ని పార్టీలమధ్య ఐక్యత పెరిగింది.

ఎస్. ఎస్. పి, ఇంకా నాయకత్వం విషయమై ఒక నిర్ణయానికి రావలసివున్న దళ్‌లోని మిగతా పార్టీలు శ్రీ చరణ్‌సింగ్‌ను కలవరచే విషయమై సంప్రదించుకుంటున్నాయి.

చరణ్‌సింగ్ దళ్ నాయకత్వానికి రాజీనామా ఇచ్చే ఎత్తులో యు. పి. లో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడడం తప్పదని ఈ పార్టీలు భావిస్తున్నాయి. అందువల్ల దళ్ నిచ్చిత్తి ఎలాగుకు అవి కృషి చేస్తున్నాయి. శ్రీ చరణ్‌సింగ్ తన ఉద్దేశాన్ని మార్చుకొనేలా ప్రయత్నం జరుగుతున్నది.

సంయుక్త విధాయక్ దళ్‌లోని కొందరు ముఖ్యులు ఈ విషయమై నేడు సంప్రతింపులు జరిపారు. ముఖ్యమంత్రి ఆయన అభిప్రాయం మార్చుకొనేలా వారు ప్రయత్నించవలసిందిగా నిర్ణయించుకొన్నారు.

ధాన్యం అధికోత్పత్తిలో పంజాబ్ అపూర్వ కృషి

లూధియానా, డిసెంబర్ 8— పంజాబ్‌లో ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరగగలదని, నిదుకు సుమారు 42 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి జరగగా, ఈ యేడాది అది 50 లక్షల టన్నుల వరకు హెచ్చుగలదని భావిస్తున్నామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గుర్నామ్‌సింగ్ మొన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఎరువుల వినియోగానికి పరపతి సౌకర్యాలు

సాలీనా రు. 450 కోట్ల మేరకు కల్పించాలని అంచనా

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— రైతులకు రసాయనిక ఎరువుల సరఫరాకై సాలీనా రు. 450 కోట్ల మేరకు పరపతి సౌకర్యాన్ని కల్పించవలసి వుంటుందని భారత ఎరువుల సంఘం చైర్‌మెన్ శ్రీ ఎం. కె. కె. నాయర్ నేడు అంచనా వేశారు.

మన దేశంలో 80 శాతం మేరకు మాత్రమే ఎరువులు రైతులకు సరఫరా అవుతున్నాయని ఆయన తమ సంఘం 12వ వార్షిక సమావేశంలో తెలిపారు.

ఎరువుల ఉత్పత్తిలక్ష్యాన్ని అందుకొనగల మన్న ఆశాభావాన్ని శ్రీ నాయర్ వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధతను సాధించే నిమిత్తం మన దేశం ఉన్నదని, ఎరువుల పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక, ఇంజనీరింగ్ విజ్ఞానంలో కూడా మనం స్వయం అధారితం కాగలమని శ్రీ నాయర్ తెలిపారు.

దేశానికి దాదాపు ఎరువులను ఉత్పత్తి చేయడంతోనే సరిపోదని, గరిష్ఠ ప్రమాణంలో అవి వినియోగమయ్యేలా చూడాలని, అ ప్పుడుతో వ్యవసాయ పరపతి సౌకర్యాలను కల్పించాలని ఆయన కోరారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం

సీనియర్ అధికారులను ఘెరావ్ చేస్తూ కార్మికుల ప్రదర్శనలు

కలకత్తా, డిసెంబర్ 8— అడుగు ఉద్యోగులను సస్పెండు చేస్తూ దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం యాజమాన్యం ఉత్తర్వు జారీచేసినందుకు నిరసనను తెలుపుతూ దాదాపు రెండువేల పనివారలు నిన్న కర్మాగారం సీనియర్ అధికారులను ఘెరావ్ చేశారు. వారు సస్పెన్షను ఉత్తర్వులను ఉపసంహరించవలసిందిగా కోరారు.

పోలీసులు వచ్చి జోక్యం చేసుకున్న తర్వాత కాని పనివారలు చెదరిపోలేదు. మొన్న కూడా కార్మికులు ఇట్టి ప్రదర్శనలు ఇలాగా పోలీసులు 40 మందిని అరెస్టు చేశారు.

కేరళ రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి గ్రిడ్

త్వరలో నిర్మాణం పూర్తి

తిరువేంద్రం, డిసెంబర్ 8— వచ్చే సంవత్సరం మధ్య నుంచి కేరళ గ్రిడ్ ద్వారా కేరళ రాష్ట్రానికి అంతటికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

కేరళ రాష్ట్రంలోని మద్రాస్ ప్రాంతానికి ప్రస్తుతం మద్రాస్, మైసూరులు నుంచి కొంటున్న విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు.

మంగళూరు మిగతా కేరళతో కలిపే ట్రాన్స్‌మిషన్ లైన్ల ఏర్పాటు కొనసాగుతున్నది. ఈ పనులు త్వరలో పూర్తి చేయగలరు. దీనితో కేరళ విద్యుచ్ఛక్తి గ్రిడ్ నిర్మాణం పూర్తి అవుతుంది.

కేరళలో ఎం. జి. ఓ. ల కరవుభత్యం హెచ్చింపు

తిరువేంద్రం, డిసెంబర్ 8— కేరళ ప్రభుత్వం తన ఉద్యోగులకు డిసెంబరు ఒకటవ తేదీనుంచి కేంద్ర ప్రభుత్వం రేట్ల ప్రకారం కరవుభత్యాన్ని చెల్లించడానికి నిశ్చయించింది.

పార్ట్‌టైమ్ ఉద్యోగులకు, స్థానిక సంస్థల సిబ్బందికి మాత్రం ఈ సౌకర్యం లభించదు.

ఈ నిర్ణయం పరిశీలనగా రాష్ట్ర ప్రభుత్వానికి సాలుకు అదనంగా 4.63 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అధికార ప్రతినిధి చెప్పారు.

పార్ట్‌టైమ్, స్థానిక సంస్థల ఉద్యోగుల కోర్కెలను వచ్చేవారంలో పరిశీలిస్తారు.

అస్సాం రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ సమస్య

జనవరి 13 ప్రకటన నుంచి ప్రభుత్వం వెనుదీయదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— అస్సాం పునర్వ్యవస్థీకరణకు సంబంధించి జనవరి 13న ప్రభుత్వం చేసిన ప్రకటననుంచి అది వెనుదీయుటలేదనే ఆరోపణ నిరాధారమైనదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ అన్నారు.

ప్రభుత్వం తన ప్రకటననుంచి వెనుకంజ వేయగలదని హిల్ నాయకులలో ఏర్పడిన అభిప్రాయాన్ని అస్సాం హిల్ పీపుల్స్ ప్రతినిధి పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. జి. స్వెల్ ప్రధాని దృష్టికి తీసుకువెళ్లగా, అటువంటి ఉద్దేశ్యాలను ప్రభుత్వానికి ఆపాదించడానికి ప్రయత్నించగూడదని ఆమె అన్నారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణకు సంబంధించి తమ వాదనను కాంగ్రెసుపార్టీ కార్యవర్గం సమావేశంలో వివరించడానికి శ్రీ స్వెల్, శ్రీ విశ్వనారాయణ్ అహ్వానించారు.

వాళ్ళే లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానంగా ఈ సమస్యను బాధితుడా వేయాలనే తలంపు ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని హోం మంత్రి శ్రీ చవాన్ అన్నారు. అయితే ఈ విషయం ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో తర్కకు వస్తుందో రాదో కాలమే చెప్పాలనుకుని ఆయన అన్నారు. తమ వాదనను వివరించడానికి అస్సాం నాయకులు అవలంబించిన పద్ధతిని ఆయన అభినందించారు.

ఈ విషయంపై పార్లమెంటు తుది నిర్ణయం చేయవలసి ఉన్నందున అస్సాం నాయకుల వివరణ సదుద్దేశానికి దారితీయగలదని ఆయన అన్నారు.

వెనుకబడిన దేశాలకు ఆస్ట్రేలియా సహాయం

ఇండియా మంత్రి శ్రీ దినేష్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— వర్తమాన దేశాలు ఇతోధికంగా సహాయాన్ని కోరేందుకు అనుగుణ పద్ధుల్లగల ప్రతినిధి వర్గం మొన్న ఇక్కడికొచ్చింది.

77 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధి వర్గానికి ఇండియా వాణిజ్య శాఖమంత్రి దినేష్‌సింగ్ నాయకత్వంవహిస్తున్నారు ప్రతినిధి వర్గం ఆస్ట్రేలియా, జపాన్, న్యూజీలాండ్‌ను సందర్శిస్తుంది.

ఆస్ట్రేలియా జాతీయ ఉత్పత్తిలో నూటికి ఒకవంతు భాగాన్ని అభివృద్ధిజెందుతున్న దేశాలలో పెట్టుబడి పెట్టాలని వెనుకబడిన దేశాల ప్రతినిధివర్గం కోరగలదు.

అభివృద్ధి జెందుతున్న దేశాలు ఆస్ట్రేలియాతో ఎటువంటి లేకుండా వాణిజ్యం పెంపొందించుకొనడానికి నడుపాయాలను కల్పించవలసిందని కోరగలమని శ్రీ దినేష్ సింగ్ తెలిపారు.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఆస్ట్రేలియా సాంకేతిక సహాయాన్ని యివ్వగలదని ఆయన అన్నారు.

ఆస్ట్రేలియా ఇండియాకు సయంకంగా అనేక వస్తువుల ఉత్పత్తిలో కృషి చేయవచ్చునని ఆయన తెలిపారు.

ఐక్యరాజ్యసమితికి వియత్నాంగ్ ప్రతినిధులు

రావడానికి అనుమతి కోరినట్టు ఆర్థర్ గోల్డ్‌బర్గ్ వెల్లడి

న్యూయార్క్, డిసెంబర్ 8—

ఐక్యరాజ్య సమితి ఇదరు ప్రతినిధులను పంపవలసిందని వియత్నాంగ్ గెరిలాలకు చెందిన వియత్నాం జాతీయ విముక్తి సంఘటనను కోరినట్టు అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ నిన్న వెల్లడించారు.

వియత్నాంగ్ ప్రతినిధులను ఎందుకు ఆహ్వానించినది వివరాలు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

సమితిలో తమకు ప్రత్యేక హోదా కల్పించాలని వియత్నాంగ్ ప్రతినిధులు కోరలేదని కూడా గోల్డ్‌బర్గ్ వెల్లడించారు.

సమితి ప్రధాన కార్యాలయంలో వుంటూ తమ విధులను నిర్వహించడానికి వారు అనుమతి కోరారని, పత్రికలవారికి, రేడియో, టెలివిజన్ సంస్థలకు ఇంటర్వ్యూలు ఇవ్వకుండా వుండకూడదని కూడా స్పష్టపరచారని ఆయన వివరించారు. కడచిన నవంబరులో వచ్చిన ప్రతిపాదన వస్తుతం ముగిసినట్టు భావిస్తున్నామని గోల్డ్‌బర్గ్ అన్నారు.

గోల్డ్‌బర్గ్ రాజీనామా వదంతులు

సమితి అమెరికా ప్రతినిధి పదవికి గోల్డ్‌బర్గ్ రాజీనామా చేయాలంటే వస్తున్న వదంతులను ఖండించడానికి లేదా ధృవపరచడానికి నిన్న ఆయన నిరాకరించారు.

"ఇదంతా ఊహాగానానికి సంబంధించిన విషయం" అని ఆయనతనను కలవనుకున్న వ్యక్తి కలవారితో అన్నారు. "నేను రాజీనామా చేయలేదు." అని ఆయన అన్నారు.

వియత్నాం సమస్యపై అమెరికా ప్రెసిడెంట్‌తో గోల్డ్‌బర్గుకు అభిప్రాయభేదాలున్నట్టు చెప్పబడుతున్నది.

గోల్డ్‌బర్గ్ ప్రస్తుత పదవికి రాజీనామా యిచ్చిన పక్షంలో న్యాయవాద వృత్తిని స్వీకరించగలరని అంటున్నారు. ఇందుకు తగిన ఏర్పాటును ఆయనచేసుకొంటున్నారు. గోల్డ్‌బర్గ్ సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి.

వియత్నాం సమస్యను శాంతియుత సంఘంలో ఉన్చాలని అమెరికా ప్రెసిడెంట్ సూచించారని, అయితే ముందుగా అమెరికా సమాన దాడులను నిరమింపవలసి వుంటుందని గోల్డ్‌బర్గ్ సూచించారని. ఈ ప్రతిపాదనను అమెరికా ప్రెసిడెంట్ తిరస్కరించారని తెలుస్తున్నది.

వియత్నాంగ్ గెరిల్లాల లొంగుబాటు

88 మంది వియత్నాంగ్ గెరిల్లాలు మొన్న మంగళవారంనాడు అమెరికన్ దళాలకు లొంగిపట్టు పైనిక ప్రతినిధి తెలిపారు. ఇంతమంది వియత్నాం యుద్ధంలో లొంగిపోవడం జరగలేదని ఆ ప్రతినిధి అన్నారు.

లొంగిపోయినవారిలో ప్లటూన్ కమాండర్, మరొక వ్యక్తి కూడా వున్నారు. గెరిల్లా దళం వద్ద అయిదు ఆయుధాలున్నాయి. ఈ గెరిల్లాలు వియత్నాంగ్ ఆధీనంలోని ప్రాంతానికి చెందినవారు.

వియత్నాంలో అమెరికా విధానాలు: సిహనౌక్ విమర్శ

సింగపూర్ ప్రధాని గౌరవార్థం ఇచ్చిన విందు సందర్భంలో కంబోడియా అధినేత ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ మాట్లాడుతూ, వియత్నాంలో అమెరికా అవలంబిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు.

వియత్నాంను సర్వనాశనం చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని, ప్రజాస్వామ్యం, క్రిస్టియానిటీ పేరిట వియత్నాం ప్రజలను హత్యాకాండకు గురిచేస్తున్నదని ఆయన ఆరోపించారు.

వియత్నాంగ్ ప్రతిఘటనను అమెరికా ఎప్పటికి ఆణచివేయజాలదని ఆయన అన్నారు.

సింగపూర్ ప్రధానితో మాట్లాడుతూ, వియత్నాం ప్రజలు తమ భవిష్యత్తును ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా నిర్ణయించుకొనగలరని ఆశిస్తున్నామని అన్నారు.

వెక్కికోసటిలో వంతెన కూలి 60 మంది మృతి

మెక్సికోసిటీ, డిసెంబర్ 8— మొన్న ఇక్కడ ఒక వంతెన కూలిపోయిన ఫలితంగా 60 మంది కార్మికులు మృతి చెందారు. అ వంతెన రెండుగా కూటిపోయిన పలితంగా కూలిలు బురద, కాంక్రీటులో కూరుకొనిపోయారు.

వంతెనపై వున్న 12 మంది, వంతెన క్రింద వున్న 48 మంది మరణించారు. అయితే ఖచ్చితంగా ఎంతమంది మరణించినది వెంటనే తెలియరాలేదు.

ఈ సందర్భంలో పలుగురి ప్రాణాలను రక్షించగలిగారు. ఎనిమిది మృతి దేహాలను వెలికి తీశారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రంట్ మంత్రివర్గాన్ని రద్దు చేయడంపట్ల గవర్నర్ చర్యకు ఆక్షేపణను తెలుపుతూ కేరళ అధికారి ఒకరు సమ్యాపిస్తు పార్టీ ఉమర్య ఒక తీర్మానాన్ని ఆమోదించినట్టు కొచ్చిన్ వార్త.

వర్గీకృత ప్రకటన
ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, విజయవాడ నివాసులు శ్రీ పి.వి.నారాయణగారి పేర నమోదు చేసిన ఎక్కా తెలివరి అర్జీ నం. A/3702 dt 28.2.1967. 10 టన్లు. 4,000 DW పంచులు, 40'' × 28'' సైజు 8×8. Plain. బేలు ఒక్కటికి 400 పంచులు గలవి పోయినట్లు రిపోర్టు వచ్చినది. అందుచే పైన పేర్కొనబడిన ఎక్కా తెలివరి అర్జీ ఎవరైనను కొనుటగాని, మరి ఏ విధమైన సంబంధము పెట్టుకొనుటగాని కూడదనియు, అది చెల్లనేదనియు యిందుమూలముగా హెచ్చరించబడుచున్నది. ఇట్లు,
ది నెల్లిమర్ల జూట్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
3, నేతాజీ సుభాష్ రోడ్, కలకత్తా-1.
ఫ్యా

రేపల్లె సమితిలో రోడ్ల అభివృద్ధికి కృషి

బడ్జెట్టులో రు. 177 వేలు మంజూరు

మునిసిపాలిటీలో ప్రజారోగ్యంకోసం రు. 144 వేలు కూడా కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రేపల్లె, డిసెంబరు 8—

రేపలె పంచాయతీ సమితిలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణాలకై 1968-69 సంవత్సరం బడ్జెట్టులో రు. 1,77,637 లు మంజూరు చేశారు.

పంచాయతీ సమితి స్టాండింగ్ కమిటీ వారు ప్రెసిడెంటు శ్రీ దేశిరెడ్డి సుబ్బారావు అధ్యక్షతన సమావేశమయి ఈ కింది విధంగా ప్రతిపాదించగా సభ్యులకు ఆమోదించారు:

వ్యవసాయానికి రు. 1,370 లు, ఆరోగ్యం కోసం రు. 4,500 లు, పశువుల నీటి తణుకు రెండు వేలు, శ్రీ సంక్షేమానికి రు. 1,080 లు.

సమితి ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు విద్యాసంవత్సరం మధ్యలో ఎట్టి ఎరిస్థులలోను బదిలీచేయరాదని కూడా వారు తీర్మానించి ఆదర్శప్రాయులయారు.

మునిసిపల్ బడ్జెట్టు

రేపల్లె, డిసెంబరు 8— మొన్న పట్టణ మునిసిపాలిటీ సభ్యులు చైర్మన్ డాక్టరు మైనేని కోటయ్య అధ్యక్షతన సమావేశమై 1968-69 సంవత్సరపు బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రాథమిక విద్యకు రు 2,02,420లు, ప్రజారోగ్యంకోసం రు 1,43,132 లు సెకండరీ విద్యకు రు.37,700 లు గోదాముల నిర్మాణానికి రు. 70 వేలు కేటాయించారు.

మునిసిపాలిటీ ఆదాయం వృద్ధి చేయడానికి తగిన పథకాలు ఇవ్వడంకై మునిసిపాలిటీ సభ్యుల నుండి ఈ కింది కార్యవర్గం భారిని ఎన్నుకున్నారు:

డాక్టరు మైనేని కోటారామయ్య, డాక్టరు కోటయ్య, శ్రీయుతులు కొరపాటి రామమోహనరావు, అంగాలకుర్రు వెంకటరావు, పెదగోపు దయయ్య.

రాజకీయాలకు అతీతంగా విద్యాసంస్థలు

బ్రాహ్మణకొట్కూరు సభలో శ్రీ ఎం. సుబ్బారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 8 — "రాజకీయ దేవాలయాలుగా విద్యాసంస్థలు కొనసాగుతూనున్నాయి, అవి విద్యాసంస్థలుగా మిగిలి ఉండాలి" అని జిల్లాపరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ పరిమూరు సుబ్బారెడ్డి సెప్టెంబరు బ్రాహ్మణకొట్కూరు హైస్కూలులో తమకు ఇతనిచ్చిన 55 వ వార్షికోత్సవం సభలో అభిప్రాయపడ్డారు. కర్నూలు ఉపాధ్యాయ శిక్షణ కళాశాల అధ్యక్షులు శ్రీ ఆర్. వి. వేదయ్య సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా శ్రీ [illegible] శివయ్య శాస్త్రి [illegible] రాజకీయ పార్టీల [illegible] విద్యార్థులను [illegible] విద్యా సంస్థలుగా [illegible] పాలకులను [illegible] ఎగతాళి చేశారు:

ప్రజాస్వామ్యం కోసం విద్యార్థులను [illegible] పాలకులను [illegible] రాజకీయ పక్షాలకు [illegible] విద్యా సంస్థలు [illegible] అలా కాకుండా తమకున్నన్ని ఎదవుల ద్వారా దుర్వినియోగపడకుండా దూరంగా [illegible] శ్రీ ఎం. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

హెడ్మాస్టరు శ్రీ ఎస్. వి. నరసింహప్రతాప్ తొలుత స్వాగతం పలికారు. శ్రీ బండ్లాల వెంకయ్యశాస్త్రి "సంస్కృతి-సాహిత్యం" గురించి ప్రసంగించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ ఎం.వి. అవధాని, శ్రీ ఎం. ఎల్. ఎన్. శర్మ మాట్లాడారు. నందికొట్కూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బి. [illegible] రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు:

బ్రహ్మణకొట్కూరులో జిల్లా పరిషత్తు హైస్కూలు నేడు వజ్రోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ టి. కె. రావు అధ్యక్షతన జరిగినది. హెడ్మాస్టరు శ్రీ ఎస్. వి. నరసింహం స్వాగతం చెప్పారు. వారిని వివేకవంతు నమస్కరించారు. కాగోరి స్కూలు కరస్పాండెంటు కార్యదర్శి శ్రీ వి. జనార్దన రెడ్డి వారికి వివేకతను సమర్పించారు.

శ్రీయుతులు [illegible] తిమ్మారెడ్డి, బండ్లాల సాంబయ్యశాస్త్రి, పరిమూరు సుబ్బారెడ్డి, తదితరులు మాట్లాడారు. జిల్లాసభకు ఇవి కార్యదర్శి శ్రీ పి. రామచంద్రప్రసాదు సమాధానాలను సందర్శించారు.

టెక్కలి ప్రాంతంలో సహాయక కార్యక్రమాలు

చీఫ్ ఇంజనీరుకు విజ్ఞప్తి

పెక్కులి, డిసెంబరు 8— పెక్కులి డివిజన్ కృషికార్ సేన ఆధ్యక్షులు శ్రీ వి. ఎం. రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ పతారు లోకనాథం రావు గ్రంథపాలకులు శ్రీ పి. ఎస్. రెడ్డి ఇటీవల మిమోరాండాన్ని సమర్పించారు.

జె. డి. పేట కొట్టావూ అనకట్ట, బూరగం అనికట్ట భూములకు గండిమ్మ గిడ్డపై లభించిన నీరు అనికట్టు, అమలకుడియా అనకట్ట రేగులవాడు గెడ్డపై బలరామపాయిడు దాను, పన్నావీపేట వద్ద పీ. పురం డామ్ గూడెం గ్రామంవద్ద మాంపేటగెడ్డ డామ్ తీల మామిడి ధర్మపిలచెరువు, గొపీ, శ్రీపురం గ్రామాలగుండా జయకృష్ణపురంకు అడవి చెరువు రిజర్వాయరు టాంకులను అభివృద్ధి మరమ్మతులు చేయవలసిందిగా వారు కోరారు. పెక్కులి తాలూకాలో వ్యవసాయ గిడ్డంగులు, మనగోలు గిడ్డంగి, పద్మనాభ గిడ్డంగి, పీటీ పాడుదలకు పాతపట్నం తాలూకాలో అనరిమోపాగిడ్డంగి, రణగిరి గిడ్డంగి లకు మ్యూనిసిపల్ సమ ఏర్పాటు చేసి, లభ్యపర్చిన విధంగా మంజూరు చేయవలసిందిగా కూడ వారు కోరారు. పెక్కులి రెవిన్యూడివిజన్ లోని దుర్భిక్ష గ్రామాలన్నిటిలో చిన్నతరహా పీటీపాడుదల పనులను చేపట్టడానికి మరమ్మతులను ప్రారంభించాలనికూడ వారు విజ్ఞప్తిచేశారు.

సదరు కార్యక్రమాలను అధికారం వహించు కార్యక్రమాలను లోపం పాగించుకుంటుందని చీఫ్ ఇంజనీరు హామీ ఇచ్చారు.

మధ్య సర్కార్ పటభద్రుల సహకారం

కాకినాడ, డిసెంబరు 8— పెంబర్ సర్కార్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి పోటీ చేసిన వ్యక్తిగా శ్రీ పి.హెచ్. పి. భద్రరావు ప్రతిపక్ష పక్షంలో ఇటీవల పేర్కొన్నారు.

పారిశ్రామిక ఇంజినీరింగ్‌లో డిప్లొమా పొందిన [illegible] శ్రీ వీరభద్రరావు ఇటీవల అమెరికా నుండి తిరిగివచ్చారు.

టీచర్లకు జీతాలు బిట్రాడాలో జాప్యం

ఉపాధ్యాయ పరిషత్తు ఆగ్రహానికి జరు విమర్శ

కడప, డిసెంబరు 8— ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు రాయలసీమ జోన్ అగ్రనాయకులు శ్రీ పి. [illegible]రావు ఈ కింది విధంగా ప్రకటించారు:

"ఆంధ్రప్రదేశ్ పెన్షన్ పథకం సమితులలో ఉపాధ్యాయుల జీతాలు నాలుగు నెలలుగా అందడంలేదు.

మి. డి. ఓ. లు సరియైన లెక్కలు పంపలేదని, డి. ఇ. ఓ., గ్రామాల రసీదు పుస్తకం లేదని మి. డి. ఓ. లు రెడ్డరు మంచి అలాటి మేటు రాలేదని, జిల్లా పరిషత్ శాఖాధికారులు సంవత్సరం అరోపణలతో కాలం గడుపుతున్నారు. ఇలా నెలల తరబడి జీతాలు లేకుండా ఉపాధ్యాయులను బ్రతకమంటే అది ఎంత హృదయ విదారకమో ఒకసారి మానవతా దృష్టితో అందరూ ఆలోచించవలసిందే.

ఏ నెలకు ఆ నెల వచ్చే జీతాలే దాదాపు యమయాతనలు అనుభవించే ఉపాధ్యాయులకు ప్రతినెలా జీతాలు సక్రమంగా అందకపోతే వారి కర్తవ్యాన్ని ఎలా నిర్వహింతగలరు? విద్యాశాఖాధికారులు అన్యాయం చేసుకొని విద్యకు సమస్యలో గొంతుల్లో పడినట్లే. ప్రతినెలా అయిదవ తేదీలోగా ఉపాధ్యాయులకు జీతాలు బట్వాడా చేయవలసిందిగా ప్రభుత్వం, పంచాయతీశాఖ, విద్యాశాఖాధికారులు అవసరమైన ఏర్పాటుతీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము."

కలూరులో ప్రదర్శనలు

కల్లూరు, డిసెంబరు 8 రాష్ట్రోపాధ్యాయ సంఘం అమ్మంబేలా కలూరు సమితి శాఖ ఆధ్వర్యాన సమితిలోని ఉపాధ్యాయులు చేతనాలను పరిరక్షణకుగాను రెండవ తేదీ సాయంత్రం సమితి కార్యాలయం ఎదుట ఎదుర్కొన జరిపారు. సమితి శాఖ అధ్యక్షులు శ్రీ కొడ్డా సత్యనారాయణ, జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీనారాయణ మొదలగువారు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం ప్రసంగిస్తారు. శ్రీ ఆర్. వి. కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

"నెహ్రూ నాటకోత్సవాలు

నెల్లూరు, డిసెంబరు 8 — నెల్లూరు పబ్లిక్ లైబ్రరీ ఆకాడెమీ "నెహ్రూ" అధ్యర్థాన ముద్రామ కృష్ణగానసభలో నాటకాలు, నాటికలు, ఏకాంకికలు అభినయపోటీలను ఈ నెల 31 వరకు ఆరవరోజుకి నిర్ణయించారు. "నవ సమాజ" శ్రీ అక్కిరాజు పద్మేశ్వరరావు పిలికి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ పి. వి. రంగారావు అధ్యక్షత వహిస్తారు. జిల్లామతి ప్రదర్శనోత్సవం సభకు శ్రీ అడుసుమిల్లి సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ తులనాత్మక నటి శ్రీమతి జమునా రమణారావు బహుమతి ప్రదానం చేస్తారు.

జననం బంధించకూడదు

నెల్లూరు, డిసెంబరు 8— జిల్లా ఆసంబంధ శాఖాధికారిగా శ్రీ ఎం. ఉంద్రశేఖరం నియమించారు. అయన ఇటీవలగా కొచిన జిల్లా తీసుకొన్నారు.



విజయవాడ మాంటిస్సోరి విద్యాలయాన్ని దేశ్‌ముఖ్ దంపతులు సందర్శించినప్పటి ఫొటో

కాళహస్తికి నలుగురు రాష్ట్ర మంత్రుల రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, డిసెంబరు 8—రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆర్. రామలింగారెడ్డి, మునిసిపల్ శాఖమంత్రి శ్రీ ఎన్. చెంచు రామానాయుడు, రెవిన్యూ శాఖమంత్రి శ్రీ వి. వి. రాజు, ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఇక్కడకు వచ్చారు. ఆలయ ప్రాంగణంలో మంత్రులకు కానుకలు ఇచ్చారు. శ్రీ వి. జి. సుబ్బారెడ్డి మునిసిపల్ అధ్యక్షులు పి. ఆర్. మాధవరావు, శ్రీ కె. ఎం. రామిరెడ్డి, శ్రీ ఎ. నాగిరెడ్డి, శ్రీ ఎస్ ఎం కె. పరమేశ్వరరావు మొదలగువారు మంత్రులకు పుష్పమాలలతో సత్కరించారు. పట్టణ పౌరులు మంత్రులకు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం ప్రసంగిస్తారు. శ్రీ ఆర్. వి. కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రప్రజా నాట్యమండలి

పునరుద్ధరణకు ప్రయత్నాలు

విజయవాడ, డిసెంబరు 8— రెండు సంవత్సరాలుగా నాటకరంగానికి ఇతోధిక సేవలు సల్పిన ఆంధ్ర ప్రజా నాట్యమండలి పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల నెలలో విజయవాడలో సమావేశమై కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు తోడ్పడి, అన్ని విధాల సహకరించవలసిందిగా కళాకారులు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు, వాణి ఘాతిపయిలు మొన్నటివరకు చేసిన సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇలా సంయుక్త ప్రకటన చేసినవారిలో శ్రీయుతులు నాగభి, వల్లం వరసింహారావు, రామకోటి, నాయర్, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, పెద్దన్న, టి. బలసరస్వతి, కాకాలా, మూనరి వెణుగోపాల్, ప్రత్యగాత్మ, పద్మనాభం, ఏమ్ రామ, ఆమ్నాతయ్య, మూడవ పెద్ది సత్యం, శ్రీ శ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, అవిశెట్టి సుబ్బారావు, పిరిశెట్టి, మా. గోపాలే, ఎలూరు సాంబశివుడు, శివానంద చక్రవర్తి, ఇప్పటూరి కాంతారావు, ఎం. పి. రాజమయ్య, పి. వి. కె. ప్రసాద్, దాసరి బ్రహ్మాంగం ఎల్లయుడు మొదలగువారు.

మద్రాసు బృందం

ఆంధ్ర ప్రజానాట్యమండలి రాష్ట్రనిధుల విజయవాడలో జరగనున్న సందర్భంగా ఇటీవల మద్రాసు నగరంలోని ప్రజానాట్య మండలి కళాకారులు, రచయితలు, సాంకేతిక నిపుణులు సమావేశమయారు. రాష్ట్రసమస్యను ఆమోదించి చేయడానికి సిద్ధపడిన ఈ సమావేశానికి మద్రాసు అధ్యక్షుడు రచయిత [illegible] అధ్యక్షత వహించారు.

కాకినాడలో పెడ్డ్యూల్డ్‌కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం

కాకినాడ, డిసెంబరు 8— శ్రీ ఎస్. టి. జానానందకుమార్ అధ్యక్షతన షెడ్యూల్డుకులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఇటీవల ఇక్కడ ఏర్పాటయింది.

ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. శేషరావు, ఎడిటర్ కార్యదర్శిగా శ్రీ విజయకుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వై. రామేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ జి. ఎస్. ఎస్. త్రివిక్రమం ఎన్నికయ్యారు.

కడప పురపాలక సంఘం

ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎ. ఎస్. రాధాకృష్ణ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, డిసెంబర్ 7—కడప పురపాలక సంఘంలో వార్డు సభ్యులకు ఇటీవల జరిగిన కౌన్సిలర్లు ఇటీవల శ్రీ జమాలీఖాన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై పరిషత్ ప్రతిపక్షంగా ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సమావేశానికి కాసనపల్లెలు పురపాలకసంఘం మాజీ చైర్మన్ శ్రీ హాజీ మహమ్మద్ రహిమతుల్లా అధ్యక్షత వహించారు.

సమావేశమయిన 14 మంది కౌన్సిలర్లు కడప పురపాలకసంఘంలో ప్రతిపక్షంగా వుండాలని తీర్మానించారు.

ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎ. ఎస్. రాధాకృష్ణను, ఉపనాయకులుగా శ్రీ ఎస్. నబీ సాహెబ్ కార్యదర్శిగా శ్రీ ఎస్. కుతుబుద్దీన్‌ను సంయుక్త కార్యదర్శిగా శ్రీ జమాల్ ఖాన్‌ను వారు ఎన్నుకున్నారు.

దీనికన్నుగా శ్రీ అజీజుద్దీన్ నవాజ్‌ఖాన్ పర్యవేక్షణలో చేపట్టే టిడిపి వ్యవహారాలను శ్రీ ఎస్. ఎ. పత్తారీలు కోశాధికారిగాను ఎన్నుకున్నారు. శ్రీ ఎస్. ఎ. పత్తాడను ప్రతిపక్ష పార్టీకి పోషకులుగా వారు నియమించారు. అవసరమైనప్పుడు ప్రతిపక్షం తరఫున గుర్తించాలని తీర్మానించారు. జిల్లా కలెక్టరుకు మునిసిపల్ ఎన్నికల ప్రెసిడెంట్ తెలియచేయాలని మునిసిపల్ చైర్మన్‌కు తెలియజేయాలని తీర్మానించారు.

ఆకాశవాణి

ఆదివారం, డిసెంబర్ 10

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.55 విరామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత శకలం. 7.30 అమరవాణి. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 టొమ్మరిల్లు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 3.00 మీరాబాయి. నాటిక. సా॥ 6.30 స్థానిక ప్రకటనలు. 6.35 పాలిబాహన. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాతీయం వార్తలు. 6.15 వాద్యబృందం. 6.25 ప్రకటనలు. 6.30 ఎంటర్‌టైన్‌మెంట్. 7.00 తెలుగులో వార్తలు. 7.15 రూపకం. 7.30 పరవళ్లోదిలి. సంస్కృతపూరణం. 7.40 మన సంస్కృతి ప్రవచనం. 7.50 చిత్రతరంగిణి. ఎర్మ సంగీతం. 8.30 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.10 ఢిల్లీనుంచి రిలే. 10.35 జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్యగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత శకలం. 7.30 అమరవాణి. 7.40 సుగంధసంగీతం. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. 2.00 లలితసంగీతం. 2.10 బాలవినోదం. 3.00 నాటిక. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 6.30 విజయవాణి వలె. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.20 ముఖ్య ప్రకటనలు. పరాణపంగీతం. 6.30 వ్యావసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పెద్దలుగులు. 7.30 సమస్యాపూరణం. 7.55 విరామ సంగీతం. 8.10 విరామ సంగీతం. 8.15 ఈ మాసపు పాట. 8.20 చిత్రసీమ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.10 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోహెర్జ్)

మ॥ 2.00 చిత్రజ్యోతి. 2.20 సుగంధ సంగీతం. 2.30 బహుమతి. సా॥ 10.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం. 6.10 బజారు ధరలు. 6.05 వాద్యసంగీతం. 7.30 చిత్రగానం. 10.30 మధురగీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 సూర్యకాంతి. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. 3.00 శ్రోతలు కోరిన పాటలు. సా॥ 6.15 స్థానిక ప్రకటనలు. 6.30 ప్రసంగం. 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.45 రేడియో న్యూస్‌రీల్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 చిత్రగానం 11.30 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాసు ఎ వలె. 8.55 విరామ సంగీతం. 7.10 తెలుగులో వార్తలు. 7.15 ఆంగ్లగీతం. 7.30 మద్రాసు ఎ వలె. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.45 ఆటపాటలు. 9.30 కళారంగం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 2.00 [illegible] సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 7.00 తెలుగులో వార్తలు. 7.30 గీతిమాలిక. 8.15 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రజా నాట్యమండలి

పునరుద్ధరణకు ప్రయత్నాలు

విజయవాడ, డిసెంబరు 8— రెండు సంవత్సరాలుగా నాటకరంగానికి ఇతోధిక సేవలు సల్పిన ఆంధ్ర ప్రజా నాట్యమండలి పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల నెలలో విజయవాడలో సమావేశమై కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు తోడ్పడి, అన్ని విధాల సహకరించవలసిందిగా కళాకారులు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు, వాణి ఘాతిపయిలు మొన్నటివరకు చేసిన సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇలా సంయుక్త ప్రకటన చేసినవారిలో శ్రీయుతులు నాగభి, వల్లం వరసింహారావు, రామకోటి, నాయర్, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, పెద్దన్న, టి. బలసరస్వతి, కాకాలా, మూనరి వెణుగోపాల్, ప్రత్యగాత్మ, పద్మనాభం, ఏమ్ రామ, ఆమ్నాతయ్య, మూడవ పెద్ది సత్యం, శ్రీ శ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, అవిశెట్టి సుబ్బారావు, పిరిశెట్టి, మా. గోపాలే, ఎలూరు సాంబశివుడు, శివానంద చక్రవర్తి, ఇప్పటూరి కాంతారావు, ఎం. పి. రాజమయ్య, పి. వి. కె. ప్రసాద్, దాసరి బ్రహ్మాంగం ఎల్లయుడు మొదలగువారు.

మద్రాసు బృందం

ఆంధ్ర ప్రజానాట్యమండలి రాష్ట్రనిధుల విజయవాడలో జరగనున్న సందర్భంగా ఇటీవల మద్రాసు నగరంలోని ప్రజానాట్య మండలి కళాకారులు, రచయితలు, సాంకేతిక నిపుణులు సమావేశమయారు. రాష్ట్రసమస్యను ఆమోదించి చేయడానికి సిద్ధపడిన ఈ సమావేశానికి మద్రాసు అధ్యక్షుడు రచయిత [illegible] అధ్యక్షత వహించారు.

ధనపురం పాఠశాలకు భూమి

శ్రీ హనుమంతప్పచే నాలుగున్నర ఎకరాలు దానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, డిసెంబరు 8— పరిగి పిర్కాకు చెందిన ధనపురంలో ఇటీవల అప్పర్ ప్రైమరీ పాఠశాలను కానుకగా ఇచ్చారు శ్రీ కె. అంజనరెడ్డి [illegible] ఎన కావించారు.

పరిగి ప్రముఖులు శ్రీ పి. రామమల్లయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాఠశాల భవనానికై నాలుగున్నర ఎకరాల భూమిని ఉదారంగా దానంచేసిన దాత శ్రీ కె. హనుమంతప్ప దాతృత్వాన్ని ప్రశంసిస్తూ శ్రీయుతులు డాక్టరు టి. బసవరాజ్, కె. ఎస్. సూర్యనారాయణరావు, కె. రామకృష్ణ, ఎం. వెంకటరామిరెడ్డి, ఎస్. వెంకటయ్య, అయిరాజు, శ్రీనాథ్, పాఠశాల హెడ్ మాస్టర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ శేషగిరిరావార్య ప్రసంగించారు.

పాఠశాల కమిటీవారు దాతను పూలమాలలతో సన్మానించారు.

పరిగి లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. జానకీనాథ్ పాఠశాల భవన నిర్మాణానికి రు 110లు తమ విరాళం ప్రకటించారు.

పాఠశాల కమిటీ అధ్యక్షులు శ్రీ వెంకట్రాయుడు వందన సమర్పణం కావించారు.

విక్టోరియా నాటకశాల

నరసరావుపేటలో దాని పునరుద్ధరణకై సూచన

నరసరావుపేట, డిసెంబరు 8— గుంటూరు జిల్లా నరసరావుపేట మంచి శ్రీ ఎమ్మెలేటి రామకోటయ్య ఈ కింది సూచన చేశారు:

"నరసరావుపేటలో విక్టోరియా నాటకశాల 1908లో నిర్మించారు. ఆమె దాతృత్వ శ్రీ నరసింహారావు బహద్దూర్ బిరుదార్థం కారణంగా స్థానిక నిజాలు స్థలం మంజూరు చేయించుకుని వ్యయంతోనే హాలు నిర్మించుకొని 1922లో డ్రామాటిక్ సొసైటి లీడిస్టుగా చేయించుకోవడం జరిగింది. ఇందులో అనేక పౌరాణిక, చారిత్రాత్మక నాటకాలను ప్రదర్శించేవారు.

"1936లో సంభవించిన గాలివాన కారణంగా ఈ హాలు శిథిలమైనప్పటికి పురజనుల ప్రోత్సాహంవలన 1938 వరకు నాటక ప్రదర్శనలకు మాత్రం అడ్డంకి లేకుండా వుండేది. కాలక్రమేణ వున్న పురజనులలో కొందరిని నాటకశాలనిర్వాహక కమిటి సభ్యులుగా ఎన్నుకొని స్థానిక నటీనటులు ప్రదర్శనలిస్తూ వుండేవారు.

"గత 11 సంవత్సరాలనుంచి పాలకవర్గం వారి ఆధీనంలోనే నాటకశాల మరింత క్షీణదశకు వచ్చినది. ఇటీవల శ్రీ చెట్టింకొండ మెమోరియల్ డ్రమెటిక్ అసోసియేషన్ నాటకం ప్రదర్శించి హాలు పునరుద్ధరణను ప్రారంభించింది.

"నేడు రాష్ట్రంలో నాటక శాలలు చాలా తక్కువ. వున్న నాటకశాలను వ్యవస్థితంగా పునరుద్ధరించుకోవడం అవసరం. స్థానిక పట్టణ ప్రజలు జాతీయ కళాభివృద్ధికి సంబంధించిన ఈ విక్టోరియా నిర్మించిన ఈ విక్టోరియా నిర్మించిన [illegible] పునరుద్ధరణకు దోహదమేర్పడగలదని ఆశిస్తున్నాను."

అనకాపల్లి బాలానంద సంఘం కార్యవర్గం ఎన్నిక

అనకాపల్లి, డిసెంబరు 8—స్థానికరామబాలానంద సంఘం పర్యవేక్షణ సమావేశం ఇటీవల జరిగింది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ పుప్పల శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. హెచ్. శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. శర్మ, సహాయకార్యదర్శులు శ్రీ వి. సుబ్బారావు, కోశాధికారి శ్రీ చోడవరపు సూర్యనారాయణ సభ్యులు: పర్యవేక్షకులు శ్రీ కె. రామనాయుడు, వి. పట్టాభిశ్వరరావు, జి. వి. రమణయ్యదాసు, ఏ. హెచ్. కోటేశ్వరరావు, ఏ. శివరామకృష్ణ, కె. మోహనరావు.

సభలు-సమావేశాలు

పండిత పరిషత్తు

చేర్యాల, డిసెంబరు 7— మంగలూరు జిల్లా జనగామ తాలూకా చేర్యాల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ భగవద్గీత 16 వ అధ్యాయోత్సవం. శ్రీ విశిష్టాద్వైత వేదాంత పండిత పరిషత్తు ఎదవ సమావేశం 11 నుంచి 13 వ తేదీ వరకు జరుగుతాయి.

సన్మానం

చిత్తూరు, డిసెంబరు 7— స్థానికశ్రీరామపేటా మందిరంలో పదవ తేదీ ఉదయం తొమ్మిదిగంటలకు జిల్లా హిందీ ప్రచారక మండలి ఆధ్వర్యాన శ్రీ మంగళగిరి శంకరరాజుకు సన్మానం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. గోవిందరెడ్డి తెలియజేశారు.

ప్రాథమిక విద్యావ్యాప్తికి మండపేట మున్సిపాలిటీ కృషి

బడ్జెట్టులో రు. 282 వేలు కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, డిసెంబరు 8—

ప్రాథమిక విద్యావ్యాప్తికి అధిక ప్రాధాన్యమిస్తూ మండపేట మునిసిపల్ కౌన్సిలర్ ఈయేటి తన బడ్జెట్టులో రు. 2,82,369 లను కేటాయించింది.

మండపేట పురపాలక సంఘం అధ్యక్షతన చెయిర్మన్ శ్రీ వేగుళ్ళ వీరరాజు అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశమై పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టిన 1967-68, 1968-69 సంవత్సరాల బడ్జెట్టులను ఆమోదించింది. 1967-68 సంవత్సరం ప్రారంభనిల్వ రు. 2,46,345 లు. మొత్తం ఆదాయం రు. 4,17,707 లు. వ్యయం రు. 5,25,604 లు అంత్య నిల్వ రూ 1,38,548 లు.

వ్యయం వివరాలు: రోడ్ల నిర్వహణకు రు. 27.1 లు లు. రోడ్ల నిర్మాణానికి రు. 42,200 లు. మురుగునీటి పారుదలకు రు. 22,625 లు. మంచినీటి సరఫరాకు రు. 2 లు. ప్రాథమిక విద్యకు రు. 1,48,025 లు. విద్యుచ్ఛక్తి, కిరోసిన్ ఆయిల్ దీపాలకు రు. 21,052 లు. ప్రజారోగ్యానికి రు. 1,07,688 లు. ప్రభుత్వ పెట్టుబడులకు అయిదు వేల రూపాయలు కేటాయించారు.

1968-69 సంవత్సరం ప్రారంభనిల్వ రు 1,38,548 లు మొత్తం ఆదాయం 4,21,010 లు. వ్యయం రు 4,83,788 లు అంత్యనిల్వ రు 75,770 లు.

వ్యయం వివరాలు: రోడ్ల నిర్వహణకు రు 20 వేలు, రోడ్ల నిర్మాణానికి రు 12 వేలు మంచినీటి సరఫరాకు రు 14 వేలు, మురుగునీటి పారుదలకు రు 17 వేలు, ప్రాథమిక విద్యకు 1,88,444 లు విద్యుచ్ఛక్తి, కిరోసిన్ ఆయిల్ దీపాలకు రు 21,671 లు. ప్రభుత్వ పెట్టుబడులకు అయిదు వేల రూపాయల

పీకింగ్‌తో నాగ విద్రోహుల సంబంధాలు

-జనరల్ కాయటో నిరసన

కోహిమా. డిసెంబర్ 8—

ఆయుధ సామగ్రికి, ఇతర విధాల సహాయానికి నాగ విద్రోహులకు కిమూ నిస్తున్నదానితో సంబంధాలను పెటుకొనడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని నాగవిద్రోహ వాదనా వ్యవస్థలో సేనాధిపతి, రక్షణ మంత్రిగా పనిచేసిన జనరల్ కాయటో ఒక ఇంటర్వ్యూ లో తెలిపారు.

నాగవిద్రోహులలో సామవర్గానికి చెందిన కాయటో ఉమధ్య నాగవిద్రోహ వర్గాల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన వయస్సు 30 సంవత్సరాలుంటుంది. కాయటో అండదండలలో సుశిక్షితులయిన నాగ విద్రోహ వైదికులు చాలామంది వున్నారు. ఈమధ్య ఇక్కడి ముగిసిన నాగనాయకుల సమస్యలో కాయటో పాల్గొన్నారు.

నాగవిద్రోహ నాయకులలో కొంతకాలం క్రితం కాయటోకు పొరపాటులు వచ్చాయి. అప్పటినుంచి కాయటో ఎడిగా ఉంటున్నారు. నాగ సమస్యకు అన్ని వర్గాలకు సంతృప్తమైన పరిష్కారాన్ని పాదించాలని కాయటో వాంఛిస్తున్నారు. అందువల్లనే నాగ నాయకుల సదస్సులో పాల్గొన్నారు.

సదస్సులో ఉన్న నాగనాయకులు ఫీకోను గురించి కాయటో అభిప్రాయాన్ని కోరగా, ఫీకో నాగభూమి రాజకీయాలలో పాల్గొనడాన్ని తామువ్యతిరేకిస్తున్నామన్నారు. పది సంవత్సరాల క్రితమే బ్రిటిష్ పౌరసత్వాన్ని స్వీకరించి ఇండనేలో ఫీకో స్థిరనివాసాన్ని ఏర్పరచుకున్నాడని. ఇప్పుడు ఆయన నాగభూమి సమస్యలో జోక్యం కల్పించుకొనడం తగదని కాయటో సూచించారు.

నాగనాయకుల సమావేశం సమాప్తం

కోహిమా డిసెంబర్ 8— గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న నాగనాయకులతో సమావేశం నిన్నటితో సమాప్తమైంది. అజ్ఞాత నాగనాయకులతో సహా మళ్ళీ నాగనాయకుల సమావేశం త్వరలో జరపాలని ఈ సమావేశం నిర్ణయించింది.

నాగభూమి వాసిగా తుర్కిన్విల్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి పలువర్గాలకు చెందిన 50 మంది నాగనాయకులు హాజరయ్యారు.

అజ్ఞాత నాగనాయకులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు.

కాని అజ్ఞాత నాగప్రభుత్వం మాజీ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ కయటో. మాజీ రక్షణ మంత్రి శ్రీ యొహిసేనూ సమావేశానికి హాజరయ్యారు. అజ్ఞాత నాగనాయకులు నిరసన వెళ్ళవద్దని ఆదేశించినప్పటికి విరుద్ధ ఆదేశాలను లెక్కచేయలేదు.

నాగభూమి సమస్యకు సంబంధించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని అన్వేషించడమే సమావేశం ముఖ్యోద్దేశమని తెలుస్తున్నది.

వసూలు చేసిన ఆదాయం పన్ను తిరిగి చెల్లింపు

రాజ్యసభలో ఉపప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8— వసూలు చేసిన పన్నులను తిరిగిచెల్లించ వారికి చెల్లించుటకు సంబంధించి ఒకవిధమైన తాత్కాలిక ఏర్పాటు జరిగిన సందర్భాలలో అటి అధికారులపై పర్యవేక్షణ కొనసాగుతుందని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి నిన్న రాజ్యసభలో హామీనిచ్చారు.

ఆదాయం పన్ను చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించినవారి పేర్లను జిల్లా స్థాయి పత్రికలలో ప్రకటించాలనే సూచనను ఉపప్రధాని ఆమోదించారు. ఆదాయం పన్ను చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించిన వారి ఆస్తులను అక్రమార్జితమని కొనుగోలు చేయడం లేదా అప్పీసర్లకు ఇవ్వాలని శ్రీ ఎ. జి. కులకర్ణి చేసిన సూచనను కూడా ఆయన ఆమోదించారు అయితే ఇదుకు ప్రస్తుత చట్టాలను సవరించవలసి వుంటుందని శ్రీ దేశాయి అన్నారు.

ఇంతకు ముందు శ్రీ అర్జున్ అరోరా అడిగిన ప్రశ్నకు జవాబుగా వ్యక్తిగతంగా ప్రతిఒక్కరికి 50లక్షల రూపాయలకు పైగా బకాయిపడిన 32మంది జాబితాను సభవారికి సమర్పించారు.

బి. ఆర్. అండ్ సన్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ పేరును ఎందుచేత ప్రకటించలేదు అని అరోరా ప్రశ్నించారు.

కారణ వ్యక్తులు సంబంధించిన వివరాలను తెలియజేశారని, బి. ఆర్. అండ్ సన్స్ కంపెనీ లంచం తీసుకుందని అన్నారు. ఈ కంపెనీ 67 లక్షల రూపాయల మేరకు బాకాయిపడి ఉంది.

లక్నోలో 26 నుంచి బాలల మహాసభ

లక్నో, డిసెంబరు 8— అఖిలభారత బాలల మహాసభను ఇక్కడ 26 వ తేదీ నుంచి విశ్వహిందూ పరిషత్తు ఏర్పాటు చేస్తున్నది. మొత్తం 1500 నుంచి 2000 మంది బాలల ప్రతినిధులు ఈ మహాసభకు హాజరుకాగలరని తెలుస్తున్నది.

దాదాపు జాతీయ దృక్పథాన్ని ఏర్పరచడమే ఈ సమావేశం ముఖ్యోద్దేశ్యం. ప్రాథమిక విద్యా దశకుముందు విద్య ఏ విధంగా వుండాలి అన్న అంశంపైనను బాలల కేంద్రీకృత కార్యకర్తలకు శిక్షణ చేయడాన్ని గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు

8.16 మధ్య వయస్కులగు బాలలను ఈ మహాసభకు ఎంపిక చేయనున్నారు అని శ్రీ గణేశ్ దత్ ప్రకటించారు

వార్సాలో ట్రామ్ ప్రమాదం: 14 మంది మృతి

వార్సా, డిసెంబర్ 8— ట్రామ్‌కారు ట్రాలు తప్పిన దుర్ఘటనలో నిన్న ఇక్కడ 14 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు.

హైదరాబాద్‌లో పతాక దినోత్సవం సందర్భంలో గవర్నర్ భానుప్రకాశ్ "పతాక దినోత్సవ నిధి"కి విరాళ మిచ్చినప్పటి చిత్రం

శ్రీరామరాజ్యం

మెల్బోర్న్ క్రికెటు:

విక్టోరియా జట్టుచే 4 వికెట్లు నష్టానికి 331 పరుగులు

మెల్బోర్న్, డిసెంబర్ 8— ఇండియా పర్యటనలో జరిగినది. సభను వి. డి. ఓ శ్రీ పై. ఎల్. నరసింహం ప్రారంభించారు.

హెడ్మాస్టర్లు శ్రీ వి. సాంబ్యేలు శ్రీ తాళంటి వెంకటరత్నం, శ్రీ టి సుబ్బారావు శ్రీ వేమూరిపల్లి సుసందం పాత్రలు అభివృద్ధి. దేశభక్తి దైవభక్తి, క్రమశిక్షణ, ఆటల ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. శ్రీ సి. గంగయ్య బహుమతి ప్రదానం చేశారు. శ్రీ టి అప్పిస్ వందన సమర్పణ చేశారు, రాత్రికి విశ్వకళాసమితి వారు నాటకాన్ని ప్రదర్శించారు.

గుంటూరు టౌన్ టెన్నిస్ లీగ్ టోర్నమెంట్స్

పురుషుల సింగిల్స్‌లో శ్రీ గోపాలరావు విజయం

గుంటూరు డిసెంబరు 8— గుంటూరు పట్టణం టెన్నిస్ లీగ్ టోర్నమెంట్స్ ఇటీవల ఇక్కడ శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియం గ్రౌండ్స్‌లో జరిగాయి.

జిల్లా జడ్జి శ్రీ మధుసూదనరావు బహుమతులను పంచారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ జి. కుమారస్వామి అతిథులకు స్వాగతం చెప్పారు.

పురుషుల సింగిల్స్: విన్నర్స్: గోపాలరావు, రన్నర్స్: రామకృష్ణ.

పురుషుల డబుల్స్: విన్నర్స్: రామకృష్ణ, సత్యనారాయణ, రన్నర్స్: రమణ, సూర్యారావు.

మిక్స్‌డ్ సింగిల్స్: విన్నర్స్: రాజకుమారి, శ్రీమతి శేషయ్య. రన్నర్స్: శ్రీమతి జె. వర్మలారెడ్డి, కుమారి శోభ.

వెటరన్ డబుల్స్: విన్నర్స్: నరసింగరావు, ఆంజనేయులు, రన్నర్స్: శాపర్, గోవిందరావు.

మిక్స్‌డ్ డబుల్స్: విన్నర్స్: శ్రీమతి డాక్టర్ సూర్యారావు, రన్నర్స్: సుదర్శనరావు, కుమారి శోభ

బాయస్ సింగిల్స్: విన్నర్స్: సుమంత్ కుమార్, రన్నర్స్: పటేల్

బాయస్ సింగిల్స్ (15 సంవత్సరాలలోపు) విన్నర్: విర్మల్, రన్నర్: గిరిధర్ప్రసాద్

తూర్పు గోదావరి జిల్లా ఆటల పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 8— తూర్పుగోదావరి జిల్లా క్రీడామండలి 1967-68 వ సంవత్సరం ఆటల పోటీలను నిర్వహించడానికి ఏర్పాటుచేసింది.

పురుషులకు హాకీ ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, క్రికెట్, పైథాలిస్టింగు, ఉత్తమ శరీరసౌష్ఠవంపోటీలు మున్నగు వాటిని నిర్వహిస్తారు.

నవంబరు ఒకటవ తేదీనాటికి 18 సంవత్సరాలలోపు బాలురకు వాలీబాల్, బాస్కెట్‌బాల్, బాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, మున్నగువాటిని నిర్వహిస్తారు.

బాలికలకు బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, త్రో బాల్, టేబుల్ టెన్నిస్ మున్నగు వాటిని నిర్వహిస్తారు, ఈ పోటీలను ఈ కింది తేదీలలో నిర్వహిస్తారు.

బాలికలకు గేమ్స్ అథెటిక్స్, 18 వ తేదీ నుంచి, పురుషులకు, బాలురకు ఆటలు 22వ తేదీనుంచి, బాలురకు, పురుషులకు ఎథెటిక్స్ 26, 27వ తేదీలలో.

నిర్ణయించిన పాఠంలలో ఎంట్రీలను, ప్రవేశరుసుంను పంపుటకు, జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ పి.బి. నెం 102. కాకినాడ-2 కు 12వ తేదీనాటికి చేరునట్లుగా పంపవలెను.

బాలికల విషయంలో 16వ తేదీలోగా పంపవలెను. బాలికలకు ప్రవేశరుసుం లేదు.

అలెప్పి జిల్లాలో వర్షాభావంవల్ల 17 వేల ఎకరాలలో వంటలు దెబ్బతిన్నాయని, దుర్భిక్ష పరిస్థితులు నెలకొనే సూచనలు కన్పిస్తున్నాయని అలెప్పి వార్త.

"సోమశిల ప్రాజెక్టుపై పని 1969 లో ప్రారంభంకావచ్చు"

నెల్లూరుజిల్లా దుర్భిక్ష ప్రాంతాల పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి వివరణ

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి కందుకూరు డిసెంబరు 8—

సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలను 1969 లో చేపట్టవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

నెల్లూరు జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రికి పెద్దమంది జిల్లా దుర్భిక్ష పరిస్థితులను వివరిస్తూ మెమొరాండంలను సమర్పించారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి, అటవీశాఖ మంత్రి శ్రీ చెంచురామనాయుడు తిరుపతినుంచి నిన్నటి ఉదయం పొదిలి చేరుకొన్నారు.

శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి, ఎస్. శ్రీనివాసులురెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, వి. రామచంద్రారెడ్డి, ఏ. వెంకటరెడ్డి తదితర అనధికార, అధికారప్రముఖులు ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం చెప్పారు.

కోట సమితి ప్రాంతంలోను, గూడూరు తాలూకాలోను దుర్భిక్ష పరిస్థితులను గురించి కోట సమితి అధ్యక్షుడు ఒక మెమొరాండం సమర్పించారు.

విమ్మట ముఖ్యమంత్రి బృందం వెంకటాచలం వెళ్ళారు.

సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి శశరథ రామిరెడ్డి, సభ్యులు ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితులను గురించి, త్రాగు నీటి సమస్యను గురించి ముఖ్యమంత్రి బృందం కావలి వెళ్ళింది.

ఈ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితుల నివారణకు సమితి అధ్యక్షులు, సభ్యులు, జిల్లా ప్రముఖులు, ఇతర అధికార, అనధికార ప్రముఖులు సహాయ కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా తీవ్ర కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంతరంగిక భేదాలను విస్మరించి, దుర్భిక్ష పరిస్థితుల నివారణకు పట్టుదలతో కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

పరిస్థితి కీలకంగా వున్నదని, ప్రజలు అత్యధికశ్రద్ధతోను, ధైర్యంతోను ఈ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనాలని. ప్రభుత్వానికి సహకారాన్ని అందజేయాలని ఆయన చెప్పారు.

రాపూరు, పడలకూరు సమితి అధ్యక్షులు కూడా తమ ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులను గురించి విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి, కలెక్టర్ పోలీసు సూపరింటెండెంటు, తదితర అధికార, అనధికార ప్రముఖులు కూడా ఈ సందర్భంలో హాజరయ్యారు. వెంకటాచలంనుంచి ముఖ్యమంత్రి బృందం కావలి వెళ్ళింది.

అఖిలభారత తెలుగు రచయితల నాల్గవ మహాసభలు

హైదరాబాద్ డిసెంబరు 8 — మే జూన్ మొదటివారంలో నెల చివరగాని అఖిలభారత తెలుగు రచయితల నాల్గవ సభలు జరుగనున్నవని సమాచారం. వేగం కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు తెలియజేశారు.

విపణివీథి

విజయవాడ, డిసెంబరు 8—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	470.00
" 10 గ్రాములు	4.80

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	510.00
పాలకొల్లులో	400.00
అమలాపురంలో	470.00

ధాన్యం (కొత్తవి)

అక్కుబియ్య	34.50
వెండ్లు	41.25

నియ్యం (కొత్తవి)

అక్కుబియ్య	72.69
వెండ్లు	88.42

అపరాలు

కందులు	150.00
మినుములు	140.00
పెసలు	120.00
శనగలు	200.00
వేరుశనగకాయలు	97.82
వేరుశనగ పప్పు	150.00
వేరుశనగ నూనె	308.80

మద్రాసు మార్కెట్

(టి పెనింగ్)

మద్రాసు, డిసెంబర్ 8—

వేరుశనగ నూనె	315.00
వేరుశనగ పిండి	38.00
వేరుశనగపప్పు	123.00
ఆముదపు నూనె	315.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, డిసెంబర్ 8—

శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. బోర్ : నెం. (43889)

[ధరలు 100 కె. జి. లకు]

వరుసు	190.00	255.00
కందులు	180.00	165.00
ఎర్ర కందులు (తిప్పకి)	140 00	145.10
పెసలు	130.00	13[illegible].00
మినుములు	143.00	14[illegible].00
శనగలు	180.00	105.00
ఉలవలు	65.00	66 00
వెల్లం	168 00	185.00
పెసలు	60.00	80.00
మిర్చి	145.00	200.00
చింతపండు	250.00	425.00
ఉల్లిగడ్డలు	26.00	31.00
గోధుమలు	165.00	175.00
తుమ్మలు	88.00	90.00
నువ్వులు	185.00	210.00
ఇలాతి పలుపులు చిన్నవి	118.00	122.00
ఇలాతి పలుపులు పెద్దవి	170.00	175.00
ఆముదాలు	142.00	145.00
ఎత్తి గింజలు	62.00	68.00
పెద్ద కందిపప్పు	280 00	238.00
చిన్న కందిపప్పు	215.00	228.00

ధరల పెరుగుదల నిరోధం

ప్రభుత్వం సాధించలేక పోతున్నందుకు పేమర్క

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8— రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. వి. రమణయ్య ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన ఈమధ్య సమావేశమైనప్పుడు ప్రభుత్వం ధరలను అదుపు చేయలేక పోతున్నందుకు పాతకాలపీజాను. పన్ను రెట్లను హెచ్చించినందుకు విమర్శించింది. పెంచినట్టి నియ్యం, ఇతర జీవితావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించవలసిందిగా రిపబ్లికన్ పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.

ఆకాశవాణి

విజయవాడ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలు

విజయవాడ డిసెంబరు 8— ఆకాశవాణి, విజయవాడ కేంద్రం రేపు తొమ్మిదవ తేదీ రాత్రి 9.15 గంటలకు ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవం నిర్వహిస్తుంది. భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి స్నాతకోత్సవాన్ని ప్రసారం చేస్తుంది.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ విజయవాడ, విజయదాడ పర్యటనసందర్భంలో ఏర్పాటుచేసిన సభాకార్యక్రమ నిర్వహణను కూడా ఆదివారం రాత్రి 8.30 గంటలకు రేడియోద్వారా ప్రసారం చేస్తారు.

ఎప్పుడు వస్తాయో తెలియని, వర్షాలని గురించి అతను చింతించ నవసరం లేదు...
పెరడుకంటె అతని దగ్గర కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ పంపింగ్ సెట్ వుంది. అది అతనికి ఆశాభంగమును కలుగజేయదు.

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్‌లు వీటికి ప్రసిద్ధికెక్కినవి:
సునాయాసంగా స్టార్ట్ అవడం
పొదవకుండా పనిచేయుట
వాడకపు ఖర్చు తక్కువ
విడి భాగములు లభించుట
దేశమంతటా డీలర్లు వుండడం
అమ్మకం తరువాత సర్వీసు

అతని నమ్మకము...


టెవి 1 ఎంజిన్ పంపుసెట్ (½ హార్స్‌పవర్)


ఎవి 1 ఎంజిన్ పంపుసెట్ (½ హార్స్‌పవర్)


1 ఎమ్ ఎంజిన్ పంపుసెట్ (10 హార్స్‌పవర్)

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ మాత్రమే రక్షణ నమ్మకమును కలుగజేస్తుంది

తయారుచేయువారు: కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.
రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

(BOMBAY) గం: 6731 TEL

ఇతర వివరాలకు మీకు సమీపంలోవున్న మా అనుమతిపొందిన డీలరును సంప్రతించండి లేదా వ్రాయండి.

డిస్ట్రిబ్యూటర్లు: గంటి అండ్ కం. ప్రై. లి., 123 మహాత్మాగాంధి రోడ్, సికిందరాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు. 1. మెస్సర్స్ తెలంగాణా ట్రేడర్స్, జయప్రకాశ్ నారాయణ్ రోడ్డు, వరంగల్ — సైదనీరోడ్, ఖమ్మం — గాంధి రోడ్డు, కరీంనగర్. 2. మెస్సర్స్ నాగార్జున టేరర్స్, ముకాస్ రోడ్డు, నల్లగొండ. 3. ది హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 2-2-122, న్యూ బస్ స్టాండు రోడ్డు, మహబూబ్ నగర్-123, మహాత్మా గాంధీరోడ్డు, సికిందరాబాద్. 4. మెస్సర్స్ కిర్లోస్కర్ బదర్స్ లిమిటెడ్., రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు. 5. మెస్సర్స్ నిజామాబాద్ ఇండస్ట్రియల్ ఏజన్సీస్, 7-4-304, రేపరోడ్డు, నిజామాబాద్. 6. మెస్సర్స్ సాగర్ ఏజన్సీస్, నర్సాల్ జిల్లా, అదిలాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బదర్స్ లి., 238/243, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు: (1) శ్రీ కుసుమ హరినాథ్ ఇంజినీరింగ్ కం., దేవాగారెడ్డి, విజయదుర్గం-1. ద్రాంచి: శ్రీకాకుళం — మెయిన్ రోడ్డు, రాజమండ్రి — పాత మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ-1 — మునిసిపల్ బిల్డింగ్, కర్నూలు. (2) ప్రస్తుతాలు ఇంజినీరింగ్ కం., మెయిన్ రోడ్, కాకినాడ-1. (3) వీరభద్ర దరస్ బొంబాయి, మునిసిపల్ పేట, నిజామాబాదు, పట్టిసగోదావరి జిల్లా. (4) కమ ఇంజినీరింగ్ కం., స్టేషన్ రోడ్, గుంటూరు-1 ద్రాంచి నరసారావుపేట జిల్లా గుంటూరు. (5) రెడ్డి అండ్ కం. 1) రైల్వే స్టేషన్ రోడ్డు, కాడపట్టి, జిల్లా అనంతపురం. 2) నూనూస్ రోడ్, ఒంగోలు. (6) ఆంధ్రప్రదేశ్ కంపెనీ, దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు-3. (7) ఆర్వీ & కంపెనీ, హెచ్. 2, 3, కస్తూరి రంగ అయ్యంగార్ రోడ్డు, మద్రాసు-18, ద్రాంచి: 22118, జాన్సన్‌పేట్ స్ట్రీట్, మిట్టూరు, ఓర్పూరు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada. Editor: Kolla Venkateswara Rao